కర్నూలు । నంద్యాల
వార్త
20 అక్టోబరు, 2022 గురువారం పేజీలు 4





# పరిశ్రమలలో భద్రత ప్రమాణాలను తప్పక పాటించాలి : జిల్లా కలెక్టర్

**కర్నూలు, అక్టోబర్, 19,ప్రభాతవార్త :** పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి ప్రమాదాలను నివృత్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశం మందిరంలో పరిశ్రమల భద్రత మరియు పర్యావరణం పరిరక్షణలో భాగంగా వివిధ శాఖల అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు సంబంధించి భద్రత ప్రమాణాలను సరైన రీతిలో పాటించాలని, అదేవిధంగా పరిశ్రమల పరిసర ప్రాంతాలలో పర్యావరణాన్ని సంరక్షించుకోవాలని, పరిశ్రమలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి భద్రతకు సంబంధించిన అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి వారిలో భద్రత పట్ల అవగాహన కల్పించే రీతిలో వారికి తెలియపరచాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనుకోని ప్రమాదాలు ఏర్పడినప్పుడు అప్రమత్తతగా మెలిగేలా వారికి అవగాహన కల్పిస్తూ, ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు వాటి తీవ్రతను ఎంతవరకు ఉంటుందో అంచనా వేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. క్లస్టర్స్, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షలో పరిశ్రమల శాఖ జి.ఎం సోమశేఖర్ రెడ్డి, ఏపీ ఐఐసి జెడ్.యం విశ్వేశ్వరరావు, కార్మిక శాఖ మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.








# ప్రత్యేక హోదా ఇస్తాం..!

**కర్నూలు, ప్రభాతవార్త బ్యూరో :**

కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని రాహుల్‌గాంధీ చెప్పారు. రాహుల్ జోడో జోడో పాదయాత్ర కర్నూలు జిల్లాలో కొనసాగింది. ఆదోని నియోజకవర్గంలో రెండవరోజు రాహుల్ పాదయాత్ర చాగి గ్రామం నుండి ప్రారంభమై ఆదోని చేరుకున్న రాహుల్ ఆదోనిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో విలేకర్లతో మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్ర పునర్విభజన చట్టాలను అమలు చేస్తామని చెప్పారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర పునర్విభజన చట్టాలను అమలు చేయకుండ మోసం చేసిందని,ఏపికి ప్రత్యేక హోదా పదేళ్లు ఇస్తామని పార్లమెంట్ సాక్షిగా చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే హోదా ఇవ్వకుండ దాటేసిందని రాహుల్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపికి ప్రత్యేక హోదాను ఇస్తామని తెలిపారు.

• వివరాలు 2లో

# బేతంచెర్లలో భారీ వర్షం..!

**- రైల్వే బ్రిడ్జి కింద వాగును తలపించేలా నీరు**
**- ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు**




**బేతంచెర్ల, అక్టోబర్19,ప్రభాతవార్త:** మండలంలో గత కొన్ని రోజులుగా ఎడతెరిలేని వర్షాలతో బేతంచెర్ల పట్టణంలోని హనుమాన్ నగర్ మీదుగా కొత్తబస్టాండ్ వెళ్లే రహదారిలోని రైల్వే బ్రిడ్జి కింద వర్షపు నీరు వాగును తలపిస్తుండడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బుధవారం కురిసిన వర్షాలతో పట్టణంలోని ప్రధాన రహదారి గుండా ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ప్రత్యామ్నాయంగా ఏర్పాటుచేసిన ఈ రహదారి పై వర్షపు నీరు పూర్తిగా ఇబ్బందికరంగా మారడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో యథావిధిగా పాతబస్టాండ్ ప్రధాన రహదారిలో వాహనాల రద్దీ అధికంగా కనిపించింది. పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక అధికారులతోపాటు రైల్వే అధికారులు చొరవ తీసుకుని వర్షపు నీరు దారి మళ్లేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# మైనింగ్ లీజుదారులు ఉత్పత్తులను ప్రారంభించండి



**నంద్యాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** జిల్లాలో మైనింగ్ లీజుదారులు నాపరాయి, సున్నపు రాయికి సంబంధించిన ఉత్పత్తి పనులు వెంటనే ప్రారంభించాలని జిల్లా జాయింట్ కలెక్టరు నారపు రెడ్డి మౌర్య లీజుదారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో బనగానపల్లె నియోజకవర్గ మైనింగ్ లీజు దారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 524 మైనింగ్ కంపెనీలకు అనుమతులు మంజూరు చేశామని కేవలం 100 కంపెనీలు మాత్రమే క్లియరెన్స్ ఉండి ఉత్పత్తులు ప్రారంభించారన్నారు. మిగిలిన 424 కంపెనీల లీజుదారులు తమ ఉత్పత్తులను ప్రారంభించలేదన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష సమావేశంలో మైనింగ్ కార్యక్రమాలు ప్రారంభించాలని అదేశించారన్నారు. లీజు దారులు తమసమస్యలను వెల్లడిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. లీజు దారులు ప్రభుత్వం నుండి తమకు ప్రొత్సాహకాలు ఇవ్వాలని, అప్రోచ్ రోడ్డు, విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలని జేసి దృష్టికి తెచ్చారు. గతంలో కంటే ప్రస్తుతం రాయల్టీ, డిఎంఎఫ్ అధికశాతం రేట్లు ఉన్నందున గిట్టుబాటు రావడం లేదని జేసి దృష్టికి తెచ్చారు. సమావేశంలో గనుల శాఖ డిప్యూటి డైరెక్టర్ నాగిని, ఎడిలు, కాలుష్య నియంత్రణ అధికారులు మైనింగ్ లీజుదారులు తదితరులు పాల్గొన్నారు.

# భగ్గుమన్న ఫ్యాక్షన్..!

**టిడిపి నేత దారుణహత్య..**

**కోడుమూరు, అక్టోబరు 18,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో మళ్లీ ఫ్యాక్షన్ పడగ విప్పింది. ఫ్యాక్షన్‌కు టిడిపి నేత బలయ్యారు. గోనెగండ్ల మండలం కున్నూరు గ్రామానికి చెందిన టిడిపి నేత కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ప్రధాన అనుచరుడు కురువ సిద్దప్పను ప్రత్యర్థులు వేట కొడవళ్లతో నరికి చంపారు. కున్నూరు గ్రామం నుండి పనిమీద కోడుమూరుకు వచ్చిన సిద్దప్పను ప్రత్యర్థులు కాపుకాచి వేటకొడవళితో నరికారు. రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న సిద్దప్పను కర్నూలు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. సిద్దప్ప 2008లో ప్రముఖ ఫ్యాక్షన్ నాయకుడు కప్పట్రాళ్ల వెంకటప్పనాయుడు హత్య కేసులో నింధితుడిగా ఉన్నాడు. ఊరిలో పొలం దగ్గర వివాదంలో సిద్దప్ప తలదూర్చడం ఒక వర్గానికి నచ్చలేదని చెపుతున్నారు. గ్రామంలోని సర్పంచ్ ఎన్నికల నుండి నడుస్తున్న వివాదాలలో సిద్దన్న ఉండడం ఈ హత్యకు దారి తీసినట్లు పోలీసులు భావిస్తున్నారు. హత్య స్థలంలో సిసి కెమెరాలు ఉన్నట్లు తెలుస్తోంది. సిసి కెమెరాల ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# సచివాలయాలు సందర్శించి.. సమస్యలు పరిష్కరించండి..!

**- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పనులు చేయండి**
**- కలెక్టర్ వస్తే కూడ కొంతమంది మండల స్థాయి అధికారులు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం**
**- జగనన్న కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పించాలి**
**- జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు**

2లో



**దేవనకొండ, అక్టోబరు 19,ప్రభాతవార్త** మండల స్థాయి అధికారులు సచివాలయాలని సందర్శించి సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామంలోని జగనన్న కాలనీ పరిశీలించారు. గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలం కబ్జాకు గురవుతుందని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలను సందర్శించి పరిశీలించాలని మండల తహశీల్దార్ సుదర్శన్‌కు ఆదేశించారు. ఈ సందర్భంగా జగనన్న ఇంటి కాలనీలో ఉండవలసిన మౌలిక వసతులపై అధికారులతో చర్చించారు. కాలనీలో విద్యుత్ సదుపాయం,తాగునీటి వసతిపై ఆయా శాఖల అధికారులతో మాట్లాడారు. లబ్దిదారులకు అన్ని రకాల వసతులను సమకూర్చే

# ఉర్దు టీచర్‌ను ఉద్యోగంలో నుంచి తొలగిస్తు ఉత్తర్వులు

**- 10 సంవత్సరాలు విధులపట్ల నిర్లక్ష్యభావంతో ఈచర్యలు**

**నంద్యాల విద్య, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** పేద విద్యార్థులకు విద్యను అభ్యసించేందుకు ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని జిల్లా బిటిఎఫ్ అధ్యక్షులు సతీష్‌కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు జిల్లాలో పనిచేస్తున్న ఒక ఉర్దు టీచర్ నఫిజ్ నాజ్ నీన్‌ను ఉద్యోగంలో నుంచి తొలగిస్తు ఉమ్మడి జిల్లాల విద్యాశాఖాధికారి నోడల్ అధికారి అయిన వి రంగారెడ్డి ఉత్తర్వులు ఆర్‌సినం.15876/బి5/బి2/2020 మేరకు ఉత్తర్వులు జారీచేశారు. ఆ ఉత్తర్వుల ప్రకారం ఉర్దు టీచరుపై 27 మెమోలు జారీచేశారు. వివరాల మేరకు నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం చాకరాజవేముల గ్రామంలో ఉర్దు పాఠశాలలో పనిచేయుచున్న టీచర్ దాదాపు 10 సంవత్సరాలు విధుల పట్ల నిర్లక్ష్యం ఉందన్నారు. దానికి సంజామల,నందికోట్కూరు, దొర్నిపాడు ఎంఇఓలు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. తోటి టీచర్లకు ఇబ్బంది కలిగిస్తు ఉర్దు చదువుతున్న పేద ముస్లీం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుడా దూరం చేయడం జరిగిందన్నారు. ఇందుకు పూర్తిబాధ్యత అయా మండల విద్యాశాఖాధికారులదే అని పేర్కొన్నారు. ఈవిషయంపై జిల్లా, రాష్ట్ర విద్యాధికారులకు బిటిఎఫ్ ఫిర్యాదుచేసిందని పేర్కొన్నారు. ముందస్తు అనుమతిలేకుండా మెడికల్ లీవ్‌లో వెళ్లారని అరోపించారు. ఎపీ నుంచి తెలంగాణ రాష్ట్రానికి మూడు సంవత్సరాలు డిప్యూటేషన్ వేసి విద్యాశాఖాధికారులు తప్పుచేశారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. కళ్లు చెవులు మూసుకున్న విద్యాశాఖాధికారులు పాఠశాలలకు వెళ్లకుండా యూనియన్ల పేరుతో కొంతమంది ధూమ్మా కొడుతున్నారని అరోపించారు. కార్యక్రమంలో బిటిఎఫ్ నేతలు జయపాల్, ఓబయ్య, శేఖర్, సంజీవ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణ కట్టడిపై..
# ప్రత్యేక నిఘా

**- లాంగ్ స్టాడింగ్ పెడింగ్ కేసులు వేగవంతం**
**- రాత్రి సమయాల్లో గస్తీ ముమ్మరం**




**నంద్యాల క్రైం, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** నేర నియంత్రణ కట్టడిలో ఎటి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి రెడ్డి హెచ్చరించారు. లాంగ్‌స్టాండింగ్ కేసులను విచారణ చేసి వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. బుధవారం డోన్, ఆళ్లగడ్డ సబ్ డివిజన్ల అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2020 సంవత్సరం ముందు కేసులు నమోదు అయి ఇంకా విచారణలో కొనసాగుతున్న కేసులను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కేసులను దర్యాప్తు ముందుగా సాగడానికి అధికారులకు మెలకువలు సూచించారు. రాత్రి సమయాల్లో బీట్ వ్యవస్థలను పటిష్టం చేయాలన్నారు. గస్తీ నిర్వహించే పోలీసు అధికారుల వాహనాలకు సైరన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. గస్తీ పటిష్టం నిర్వహిస్తే నేరనియంత్రణ తగ్గుముఖం పడుతుందన్నారు. 10 పోలీస్‌స్టేషన్ పరిధిల్లో ముఖ్యమైన ప్రదేశాల్లో రహదారులపై గుర్తించి సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. నిఘానేత్రం పటిష్టంగా ఉంటే నేరాలను నియంత్రించవచ్చని సూచించారు. సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తం చేయాలని అధికారులకు హెచ్చరికాలు జారీచేశారు. అన్‌లైన్‌మోసాలు అధికసంఖ్యలో జరుగుతున్నాయని వాటిపై ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని అదేశించారు. అదే విధంగా సైబర్ నేరగాళ్ళ 4-జి2 5జి-2 అంటూ కొత్తరకం మోసాన్ని తెరపైకి తెచ్చారని తెలిపారు. సర్వీసు నిలిచిపోతుందని ప్రజలను భయపెట్టి లింకులు పంపుతూ లింకు ఓపెన్‌చేస్తే ఫోన్ యాక్టుచేసి వ్యక్తిగత సమాచారాన్ని, బ్యాంకు అకౌంటుకు సంబధించి సమాచారాన్ని సేకరించుకొని సొమ్మును స్వాహాచేస్తున్నారన్నారు. ప్రధానంగా వీటిని కట్టడి చేయడానికి పోలీస్ వ్యవస్థ చాలెంజ్ తీసుకోవాలని చెప్పారు. జిల్లా కేంద్ర పరిధిలోని పలుప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పిఓ, సిఎస్ఓ కేసులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి. త్వరగా చార్జ్‌షిట్ దాఖలు చేసి కేసు ను సమాప్తం చేయాలని అదేశించారు. మహిళలు, బాలికల అదృశ్య కేసులపై సమగ్రవిచారణ జరపడంతో పాటు వారి అచూకి తెలసుకోవాలన్నారు. ప్రజారక్షణ కొరకు ప్రభుత్వ ప్రవేశపెట్టిన దిశయాప్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టిసారించి ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయో అక్కడ హెచ్చరిక బోర్డులు, సిగ్నల్స్ ఏర్పాటుచేయాలన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ, ఆళ్లగడ్డ డిఎస్పీ వెంకటరామయ్య, డోన డిఎస్పీ, వై శ్రీనివాసరెడ్డి, జీవన్ గంగాధర్‌బాబు, శ్రీనివాసులరెడ్డి, జయరాముడు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా ఇస్తాం : రాహుల్‌గాంధీ

**(మొదటి పేజీ తరువాయి)** కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని రాహుల్‌గాంధీ చెప్పారు. రాహుల్ జోడో జోడో పాదయాత్ర కర్నూలు జిల్లాలో కొనసాగింది. ఆదోని నియోజకవర్గంలో రెండవరోజు రాహుల్ పాదయాత్ర చాగి గ్రామం నుండి ప్రారంభమై ఆదోని చేరుకున్న రాహుల్ ఆదోనిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో విలేకర్లతో మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్ర పునర్విభజన చట్టాలను అమలు చేస్తామని చెప్పారు. మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర పునర్విభజన చట్టాలను అమలు చేయకుండ మోసం చేసిందని,ఏపికి ప్రత్యేక హోదా పదేళ్ల ఇస్తామని పార్లమెంట్ సాక్షిగా చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే హోదా ఇవ్వకుండ దాటేసిందని రాహుల్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపికి ప్రత్యేక హోదాను ఇస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు. అలాగే తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నలుగుతున్న గోదావరి జలాల పంపకాల విషయంలో ఇరు రాష్ట్రాలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని వెల్లడించారు. దేశంలో ఒకే జిఎస్టీని అమలు చేస్తామని,జిఎస్టీ వల్ల దేశంలో జీన్స్ ఉత్పత్తికి పేరుగాంచిన బళ్లారి జీన్స్ పరిశ్రమ మూతపడిందన్నారు. ఇక మూడు రాజధానులపై మాట్లాడిన రాహుల్,రాజధాని రైతులు జోడోయాత్రలో నన్ను కలిశారని,రాజధాని కోసం వాళ్ల భూములు ఇచ్చినట్లు చెప్పారని,అమరావతి రాజధానికే కాంగ్రెస్ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో వైసిపి మద్దతు కోరతారా అన్నదానిపై కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని,ఇది తన పరిధిలోనిది కాదని తేల్చారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలపై మాట్లాడిన రాహుల్,దేశంలో ఒక్క కాంగ్రెస్ పార్టీలోనే ప్రజాస్వామ్యం ఉందని,ప్రజాస్వామ్యం బద్ధంగా ఎన్నికలు నిర్వహించి పార్టీ ప్రెసిడెంట్‌ను ఎన్నుకున్నామని చెప్పారు. మిగతా ఏ జాతీయ,ప్రాంతీయ పార్టీలలో కాంగ్రెస్ లాగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించారా..?ఎందుకు నిర్వహించరని వారిని ప్రశ్నించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామని చెప్పారు. విలేకర్ల సమావేశంలో ఏఐసిసి ఏస్ సెల్ ప్రెసిడెంట్ కొప్పుల రాజు,పిసిసి ప్రెసిడెంట్ శైలజానాథ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కెవిపి రామచంద్రరావు,జైరామ్ రమేష్,జెడి శీలం,హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలు సందర్శించి.. సమస్యలు పరిష్కరించండి..!

**(మొదటి పేజీ తరువాయి)** భాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం గ్రామంలోని సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ అధికారులు తమ పనితీరును మార్చుకుని ప్రజలకు అందుబాటులో ఉండి పనులు చేయాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వచ్చిన కొంతమంది మండల స్థాయి అధికారులు రాకపోవడంతో ఉన్నతాధికారులకు చరవాణి ద్వార సమాచారం అందించి హాజరు కాని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవనకొండ తహశీల్దార్,ఎంపిడిఓలు ప్రతి నెలలో తప్పనిసరిగా నాలుగు సచివాలయాలను తనిఖీ చేసి సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని ఆదేశించారు. భూ సమస్యలు ఏవైనా ఉంటే క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు కృషి చేయాలన్నారు. జడ్‌పిటిసి కిట్టు కలెక్టర్‌తో మాట్లాడుతూ మండల కేంద్రమైన దేవనకొండలో క్రీడామైదానం,డిఎన్‌టి హాస్టల్‌కు కొత్తభవనాలు,ఎస్‌బిఐ బ్యాంకు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజు నాయుడు,ఆర్డీఓ మోహన్‌దాస్,జడ్‌పిటిసి కిట్టు,హౌసింగ్ డిఈ నాగేంద్ర,తహశీల్దార్ సుదర్శనం,ఎంపిడిఓ ఇద్రుష్ భాష, ఏఓ సురేష్‌బాబు,ఎస్ఐ భూపాలుడు,ఈఓపిఆర్‌డి సూర్యనారాయణ,హౌసింగ్ ఏఈ అనిరుద్‌బాబు,పంచాయతీ రాజ్ ఏఈ రంగస్వామి,ఏపిఓ కృష్ణమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మురళీమోహన్,విఆర్‌ఓ తేజస్విని,పంచాయతీ కార్యదర్శి రవికుమార్,వెల్ఫేర్ అసిస్టెంట్ రవీంద్ర,ఏఈఓ జయరాం,ఎంపిఈఓ వినయ్, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**రచ్చుమర్రి(మంత్రాలయం), అక్టోబర్ 19,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో పింజరి పీర్‌సాబ్(70) అనే వ్యక్తి తీవ్ర అనారోగ్యంతో బుధవారం మృతిచెందాడు.సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి బుధవారం ఇంచార్జ్ విశ్వనాథ్‌రెడ్డి చేతుల మీదుగా మృతుని కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ముందుగా విశ్వనాథ్‌రెడ్డి మృతి చెందిన వ్యక్తికి పూలమాల వేసి నివాళులర్పించారు.మృతుని కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.వీరివెంట వైసిపి నాయకులు బొజ్జప్ప తదితరులు ఉన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**నంద్యాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గెలుపుకు ప్రతికార్యకర్త కృషిచేయాల్సిన అవరం ఎంతైనా ఉందని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, రా ష్ట్రబిసి సెల్ అధికార ప్రతినిధి బి గోవిందనాయుడులు తెలిపారు. బుధవారం పట్టభద్రుల అభ్యర్థి స్థానానికి ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఉచితంగా చేపట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కును ప్రతిఒక్క పట్టభద్రుడు వినియోగించుకోవాలని మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కలిసికట్టుగా కృసిచేయాలని ఇచ్చిన పిలుపుమేరకు ఓటరు నమోదు కార్యక్రమాన్ని అందరు తిరిగి నమోదుచేయించుకోవాలని సూచించారు. ఈసందర్బంగా బుధవారం నంద్యాల తహశీల్దార్ శ్రీనివాసులుకు ఓటుహక్కు కోసం ఫారం-18 పత్రాలు అందించారు. ఈధృవీకరణ పత్రాలతో ఓటుహక్కు నమోదుక ఉ మార్గం సుగమం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎండి షాకిర్, అక్బర్, శైలబ్, సోహెల్, రాణా, అలీ, మాబాష, పట్టణ యువత పాల్గొన్నారు.

## విరాళాల కోసం విద్యాంజలి 2.0 నమోదు చేయాలి

**నంద్యాల విద్య, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యాంజలి 2.0 ప్రతిపాఠశాలలో నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలు మెరుగుపరిచేందుకు వస్తు, ధన, మరియు సేవ పరంగా స్వచ్ఛందంగా విరాళాలు వ్యక్తుల నుంచి స్వచ్ఛంద సేవా సంస్థల నుంచి ప్రవాస భారతీయుల నుంచి విరాళాలు సేకరించేందుకు విద్యాంజలి పోర్టల్‌ను ప్రతిపాఠశాలలో నమోదు చేసుకోవాలి భారతప్రభుత్వం ప్రతిపాఠశాలలో సౌకర్యాలు మెరుగుపరిచేందుకు అభివృద్ధి దశలో నడవాలని ప్రతిష్టాత్మకంగా ఈకార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. విద్యాంజలి.ఎడ్యూకేషన్.జిఓవి.ఇన్ పోర్టల్‌లో ప్రతి ప్రధానోపాధ్యాయులు తమ మోబైల్‌నం., ఓటిపి సహాయంతో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. నమోదు కార్యక్రమంలో ఏమైనా సందేహాలున్నచో మండల విద్యాధికారులను సంప్రదించాలని ఆమె సూచించారు. ప్రతిపాఠశాల విద్యాంజలి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు అయ్యేందుకు ప్రతిఒక్కరు ఏర్పాటు చేసుకోవాలని ఆమె సూచించారు.

## వైఎస్సార్ భీమాతో నిరుపేదలకు మేలు

**వెల్దుర్తి, అక్టోబర్19,ప్రభాతవార్త :** వైఎస్సార్ భీమాతో నిరుపేదలకు మేలు జరుగుతుందని రామళ్లకోట గ్రామ సర్పంచ్ పెద్దగోరంట్ల గారి నిర్మల అన్నారు.గ్రామానికి చెందిన అబ్దుల్‌రహీం అనారోగ్యంతో మంగళవారం మరణించాడు.బ్రతికున్న సమయంలో వైఎస్సార్ భీమా చేసి యున్నందున నామినిగా ఉన్న అతని భార్యకు ప్రభుత్వం నుంచి రూ.1లక్ష రుపాయలు వస్తాయని గ్రామ వైకాపా నాయకులు మాధవస్వామి,రాధాక్రిష్ణారెడ్డి,మాలిక్‌బాష తెలిపారు.వారు గ్రామసచివాలయం సిబ్బందితో మాట్లాడి ప్రాసెస్‌ను పూర్తి చేయించి బుధవారం గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా నామినికి తక్షణ సహాయం కింద రూ.10వేల రుపాయలు అందించారు.మిగతా నగదు బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ విఆర్వో బి.వి.రమణారెడ్డి,కార్యదర్శి వెంకటేష్‌నాయక్,వెల్ఫేర్ అసిస్టెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు..

## నాడు-నేడు పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు

**వెల్దుర్తి, అక్టోబర్19,ప్రభాతవార్త :** నాడు-నేడు పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఎంఇఓ ఇందిర అన్నారు.మండలంలోని రామళ్లకోట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఎంఇఓ ఇందిర ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.మధ్యాహ్నభోజనాన్ని హెచ్ఎంతో కలిసి రుచి చూశారు.విద్యారులకు శుచి శుభ్రతతో భోజనాన్ని వడ్డించాలన్నారు.అక్రమాలకు పాల్పడితే వంట ఏజెన్సీ రద్దుకు సిఫార్సు చేస్తామన్నారు.అదేవిధంగా అదే పాఠశాలల్లో జరుగుతున్న క్రీడలకు సంబంధించి క్రీడాకారుల(విద్యార్థినీల)ను ఎంఇఓ ఇందిర పరిచయం చేసుకున్నారు.పోటీల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు.అనంతరం పాఠశాల ఆవరణలో జరుగుతన్న నాడు-నేడు పనులను గ్రామ వైకాపా నాయకులు మాధవస్వామి,హెచ్ఎం,అసిస్టెంట్ ఇంజనీర్ శోభారాణితో కలిసి ఎంఇఓ పరిశీలించారు.

## అధికారంలోకి వస్తే నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం

- దేశ అభివృద్ధి ఏఐసిసితోనే సాధ్యం
- దేశం మొత్తం బిజెపి రిమోట్ కంట్రోల్‌లో నడుస్తుంది
- ఏపికి ప్రత్యేక హోదా.. పోలవరం పూర్తి చేస్తాం..
- ఏఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీ



**ఆదోని రూరల్, అక్టోబరు 19,ప్రభాతవార్త :** దేశం మొత్తం బిజెపి రిమోట్ కంట్రోల్‌లో నడుస్తుందని ఏఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీ అన్నారు. కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు చేపడుతున్న భారత్ జోడో యాత్ర 42వ రోజు బుధవారం పాదయాత్ర ఆదోని నియోజకవర్గ పరిధిలోని చాగి గ్రామం నుంచి ప్రారంభమైంది. ఉదయం 9గంటలకు ఆదోని పట్టణం చేరుకుని స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణకు చేరుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. మేము అధికారంలోకి వస్తే గ్యాస్,పెట్రోల్,డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామన్నారు. రైతులకు రూ.3లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. నిరుపేద కుటుంబాలకు నెలకు రూ.6వేలు అందిస్తామన్నారు. అలాగే ఏపికి ప్రత్యేక ప్యాకేజీ పోలవరం పూర్తి చేస్తామన్నారు. ప్రజాసమస్యలు తెలుసుకునేందుకే భారత్ జోడో పాదయాత్రను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మద్యాహ్నం భోజనం చేసుకుని ఆ తర్వాత యాత్రను ప్రారంభించి అరెకల్ గ్రామానికి చేరుకున్నారు. రాత్రి అక్కడే బస చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సన్నిహితుడు చంద్రరావు,మాజీ పిసిసి వీరారెడ్డి,సుబ్బరామిరెడ్డి,కనుమూరి బాపిరాజు,చింతా మోహన్,మద్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్,మాజీ మంత్రి జెడి శీలం,పొప్పల రాజు,ఏపి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి,పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్,మాజీ ఎంపి హర్షకుమార్, వరదరాజులురెడ్డి,ఆదోని నియోజకవర్గ ఇంచార్జ్ నీలకంతప్ప,దిలీప్‌దోకా తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ సేవలు ప్రసంశనీయం

**కోవెలకుంట్ల, అక్టోబరు 19,ప్రభాతవార్త :** ప్రజలకు సేవలు అందించడము కోవెలకుంట్ల క్లబ్ చాలా ముందున్నదని కర్నూలు రోటరీ క్లబ్ గవర్నరు సురేష్‌బాబు అన్నారు. బుదవారము అయన సతీమసమేతముగా కోవెలకుంట్ల రోటరీ క్లబ్‌ను విజిల్ చేశారు. ఈసందర్బముగా స్థానిక అద్యక్షులు బాలాజీ సింగ్ అద్యక్షనత సమావేశము నిర్వహించారు. ఇందులో అయన ప్రసంగిస్తు ఇక్కడున్న అద్యక్షులు సెక్రటరీస్వచ్ఛందము ప్రజలకు జంతువులకు సేవలు అందించడము చాలా ముందునా న్రని చెప్పారు. అలాగే 75 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవమును పురస్కరించుకుని 225 అడుగు జాతలీయ జెండాను ప్రదర్శించడము చాలా గొప్ప విషయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలాంజనేయరెడ్డి టీచరు సుబ్బయ్య,మహేశ్వరరెడ్డి,నాగభూషన్‌రెడ్డిమోహన్‌మూర్తి,అసిస్టెంట్ గవర్నరువి.త్రివిక్రమకుమారు విజయశేఖరరెడ్డి పాల్గొన్నారు.

## ఆశావర్కర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**బేతంచెర్ల, అక్టోబర్19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఆశావర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమ్మరి యశోదమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయు నాయకులు బుధవారం డిమాండ్ చేశారు.కె.యశోదమ్మ(35) ఆశావర్కర్‌గా విధులు నిర్వహిస్తు బుధవారం తెల్లవారుజామున 2గంటలకు రక్తపు వాంతులతో అనారోగ్యానికి గురైంది.చికిత్స నిమిత్తం బేతంచెర్లకు తరలించగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు వైద్యసిబ్బంది నిర్ధారించారు.దీంతో కుటుంబ సభ్యులు,తోటి ఆశావర్కర్లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న ఆశావర్కర్ల యూనియన్ మండల అధ్యక్ష,కార్యదర్శులు నాగేంద్రమ్మ,వెంకటలక్ష్మి,సీఐటీయు నాయకులు ఈశ్వరయ్య,ఎల్లయ్యలు యశోదమ్మ మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాత్రింబవళ్లు తనకు ఇచ్చిన విధులను నిర్వహించడంలో కృషిచేసిన యశోదమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం మృతురాలి భర్త సుబ్బన్నఆచారిని పరామర్శించారు.వైఎస్సార్ బీమా కింద సచివాలయ సిబ్బంది సుబ్బన్న ఆచారికి దహనసంస్కారాల కింద రూ.10వేల నగదును అందజేయడం జరిగింది.

## కేసు నమోదుతో వ్యక్తి ఆత్మహత్య

**బనగానపల్లె, అక్టోబర్19,ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో గల టంగుటూరు గ్రామానికి చెందిన కిశోర్(40) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పోలీసులు తెలిపారు.వివరాల మేరకు టంగుటూరు గ్రామానికి చెందిన కిశోర్ పై నందివర్గం పోలీస్‌స్టేషన్‌లో కేసు రిజిస్టర్ అయింది.ఈ కేసు భయంతో మంగళవారం బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామ శివార్లలో గడ్డిమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతి చెందాడని బనగానపల్లె ఎస్ఐ పి.రామిరెడ్డి తెలియజేశారు.కిశోర్ భార్య చెన్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## బనగానపల్లె టీడీపీ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బెస్త రమణ నియామకం

– మాజీ ఎమ్మెల్యే బీసీ కుటుంబాన్ని గజమాలలతో సన్మానించిన బెస్త రమణ

**బనగానపల్లెరూరల్, అక్టోబర్19,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బెస్త రమణ(టైలర్)ను నియమించినందుకుగాను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వారి సతీమణి,రా ష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి,బీసీ సోదరులు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అలాగే బీసీ బాలతిమ్మారెడ్డి,బీసీ రామనాథరెడ్డిలను శాలువలు కప్పి గజమాలలతో సత్కరించడం జరిగింది.ఈ సందర్బంగాబెస్త రమణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నన్ను గుర్తించి నాకు ఇంతటి పదవి అప్పగించినందుకు టీడీజీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడికి,బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిలకు బెస్త రమణ కృతజ్ఞతలు తెలిపారు.ఇంతటి పదవి ఇచ్చిన బీసీ కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటానని రమణ పేర్కొన్నారు.రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేస్తానని రమణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బురాహనుద్దీన్,రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అత్తార్ జాహీద్ హుస్సేన్,టిప్‌టాప్ కలాం,బొబ్బల మద్దిలేటిరెడ్డి,నుశి విష్ణువర్ధన్‌రెడ్డి, రాయల సీమ సలాం,వెల్‌కమ్ ఫోటోస్టూడియో అల్తాఫ్,శ్రీధర్,విజయ్,సుబ్రహ్మణ్యం,బొబ్బల మహేశ్వరరెడ్డి, శివ,శ్రీను,గోపాల్‌రావు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు,బీసీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఐరన్‌బండలో పశువులకు లంపిస్కిన్ వ్యాధి

**గోనెగండ్ల అక్టోబరు 19 ప్రభాతవార్త :** ఇటీవల పశువులకు వ్యాపించిన లంపిస్కిన్ వ్యాధి వ్యాప్తి చెందకుండా మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలోని పశువులకు గోట్‌ఫ్యాక్ వ్యాక్సిన్ వేస్తున్నట్లు పశువైద్యులు జ్యోతి తెలిపారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పశువులకు ఈ వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.గ్రామంలో వ్యాధి సోకిన పశువుతో పాటు గ్రామంలో ఉన్న పశువులకు లంపిస్కిన్ వ్యాధికి వేస్తున్న గోట్ ఫ్యాక్ వ్యాక్సిన్‌ను వేశామన్నారు.మండలంలోని గ్రామాల్లోని పశువులకు వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు.ఈ వ్యాధి కోప్రిక్ ప్యాక్స్ అనే వైరస్ వల్ల వ్యాపిస్తుందని,ఈగలు,దోమల వల్ల మరింత వేగంగా ఇతర పశువులకు వ్యాపిస్తుందన్నారు.ఈవ్యాధి ఎక్కువగా తెల్ల రంగు పశువులకు సోకుతుందన్నారు.ఈ వ్యాధి లక్షణాలు 105డిగ్రీల జ్వరం,నోటినుంచి ముక్కు నుంచి సొంగకారడం,కాళువాపు,చర్మంమీద గుళ్లలు,పశువు నీరసంగా ఉండటం ఉంటుందన్నారు.అయితే వ్యాధి సోకిన పశువుకు మిగత పశువులను దూరంగా ఉంచాలన్నారు.పెన్సిలిన్ వంటి యాంటిబయాటిక్స్ వాడాలని తెలిపారు.వ్యాధినిరోధక శక్తిని ఇచ్చే మందులు వాడాలన్నారు.గోట్‌ఫ్యాక్ వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలని సూచించారు.ఈవ్యాక్సిన్ గోనెగండ్ల పశువైద్యశాలలో వేస్తున్నారని తెలిపారు.ఈ అవకాశాన్ని పశువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఐరన్‌బండకు బడి బస్సు ఏర్పాటు

**గోనెగండ్ల అక్టోబరు 19 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామానికి కొత్తగా బుధవారం ఆర్‌టీసీ అధికారులు బడిబస్సును ఏర్పాటు చేశారు.ఎన్నెకండ్ల,ఐరన్‌బండ,గోనెగండ్ల,గాజులదిన్నె ప్రాజెక్టు దగ్గర ఉన్న మోడల్ స్కూల్‌కు ఈబడిబస్సు నడుపుతున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.గతంలో ఈ గ్రామాల నుంచి పాఠశాలకు వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించేవారు అయితే గ్రామస్థులు వినతి మేరకు బుధవారం నుంచి బడిబస్సును ఏర్పాటు చేశారు.

## పెద్దమౌలా సుత్తాన్‌అలీషీ దర్గాకు ఫ్యాన్‌లు వితరణ

**కోవెలకుంట్ల, అక్టోబరు 19,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సంజామలకు చెందిన తెలుగు దేశం నాయకులు హైకోర్టు లాయరు అయిన అల్లివుశేన్ దర్గాకు ఫ్యాన్‌లు వితరణ చేశారు. గ్రామంలో ఉన్న పెద్ద మౌలాసుత్తాన్‌అలీషా దర్గాలో ముస్లీంలు ప్రార్ధనలు చేసుకోవడానికి వీలుగా సీలింగ్ ఫ్యాన్‌లు కావాలని ముస్లీం పెద్దలు కోరడముతో వారి కోరిక మేరకు హైకోర్టు లాయరు అల్లీవుశేని వీటిని వితరణ చేశారు.

## పేద విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలి

**కోవెలకుంట్ల, అక్టోబరు 19,ప్రభాతవార్త :** ఉన్నత చదువులకు ఉన్నవారే కాకుండా పేద విద్యార్థులు కూడా వెళ్లాని చైల్డుఫండ్ కోఆర్డినేటరు ఖాదరుభాష చెప్పారు. చైల్డుఫండ్ దత్తత గ్రామాలైన బిజినవేముల, అమడాల,వెలగటూరు,. సంజామల, ముదిగేడు, కమలపురి,కొత్తపేట, పెద్దకొప్పెర్ల, చిన్నకొప్పెర్ల గ్రామాలకు చెందిన పేద విద్యార్థుల,విద్యార్థినీల తల్లిదండ్రులకు ఉన్నత విద్యపై అవగాహణ సదస్సు నిర్వహించారు.ఈ సందర్బముగా కోఆర్డినేటరు మాట్లాడుతూ గతంతో విద్య అనే ఏ కొంత మంది పరిదిలో మాత్రమే ఉండేదని నేడు అందరు చదువుకోవాలనే తలంపుతో మన ప్రభుత్వాలకు కూడా పేద విద్యార్థులకు ఉన్నత చదువకు సహాయం చేస్తున్నాయని వాటిని మీరు ఉపయోగించుకోవాలని చెప్పారు. కూలి వాడి కుమారుడు కూడా కలెక్టరు ఎందుకు కాకూడదని అయన చెప్పారు.కావున ప్రతి పేద వాడు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని చెప్పారు.

## ముందస్తు ఎన్నికలకు పోయినా వైసిపిని ఓడిస్తారు

– టిడిపి ఇంచార్జ్ గుడిసె క్రిష్ణమ్మ



**ఆదోని, అక్టోబరు 19,ప్రభాతవార్త :** సిఎం జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లినా వైసిపిని ప్రజలు ఓడిస్తారని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ తెలిపారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ భారీ వర్షాలకు మిరప,పత్తి పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. రైతులను ఆదుకోవా లనే ఉద్దేశ్యం జగన్ సర్కార్‌కు లేదని తప్పుబట్టారు. వరద ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎమ్మెల్యేలు,అధికారులు పర్యటించలేదని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలపై కేసులు పెట్టడం పట్ల ఉన్న శ్రద్ద రైతు సమస్యలపై లేదని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో సిబిఐ విచారణ వద్దని జగన్ అన్నారని గుర్తుచేశారు. వివేకా కుమార్తె సునీత వాదన నిజమని సిపిఐ అఫిడవిట్ వేసిందని గుడిసె క్రిష్ణమ్మ తెలిపారు.

## అతివృష్టి కారణంగా దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**దేవనకొండ, అక్టోబరు 19,ప్రభాతవార్త :** మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో కురిసిన అకాల వర్షాల వలన చేతికొచ్చిన పంట నష్టపోయిన నేపథ్యంలో మండలాన్ని అతివృష్టి కరువు ప్రాంతంగా ప్రకటించి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావుని కోరినట్లు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి వీరశేఖర్,సిపిఐ మండల కార్యదర్శి నర్సారావు తెలిపారు. ఈ సందర్బంగా బుధవారం దేవనకొండ మండల కేంద్రానికి వచ్చిన జిల్లా కలెక్టర్‌ని వామపక్షాలు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌లో కురుస్తున్నటువంటి అకాల వర్షాలు,తుఫాన్ల నేపథ్యంలో మండలంలోని పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని హంద్రీ పరివాహక ప్రాంతం మండలంలోనిపై తట్టు గ్రామాలు అధిక వర్షాల వలన పంటలు నీటిలో మునిగిపోయి దెబ్బతిన పంటనష్టం జరిగిందని నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ ఏడాది పంటల భీమా పథకం మరియు పంటనష్ట పరిహారం రైతులకు అందేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీ నాయకులు యూసుఫ్,నెట్టేకల్,అశోక్,మధు,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## పరాజయాలే విజయానికి సోపానాలు

– హెచ్ఎం మధుసూధనరావు

**పగిడ్యాల, అక్టోబరు 19, ప్రభాతవార్త :** క్రీడాకారులు ఓడిపోయినంతమాత్రాన కృగిపోరాదనీ, పరాజయాలే విజయానికి సోపానాలనీ హెచ్ఎం మధుసూధనరావు అనా న్రు. పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైధానంలో స్కూల్‌గ్రేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో బుధవారం అండర్ -17 కబడీ పోటీలను హెచ్ఎం ప్రారంభించారు. క్రీడాపోటీలో ప్రతిభను కనబరిచిన వారిని మండల స్థాయి క్రీడాకారులుగా ఎంపికచేచయడం జరుగుతుందనీ, వీరు డివిజన్‌స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారనీ హెచ్ఎం మధుసూధనరావు తెలిపారు. ఎపిఎస్‌డబ్ల్యూఆర్ లక్ష్మాపురం, కెజిబివిపాఠశాలల కబడీ జట్ల మధ్య జరుగుతున్న పోటీలకు ముందుగా క్రీడాకారుల పరిచకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, క్రీడాశ్రీ తోకల పీతాంబరరెడ్డి, పిఇటీలు రాగన్న, వెంకటేశ్వర్లు, శ్రీమతి జెశ్మంతదేవి, లావాణ్య క్రీడాకారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం అంధించే ఏజెన్సీలను రద్దు చేయాలి

**నందికొట్కూరు, అక్టోబర్ 19,ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించలేని మధ్యాహ్న భోజనం ఏజెన్సీలను వెంటనే రద్దు చేసి కార్మికులను నియమించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అప్పుడే విద్యార్థులకు మేలు చేకూరుతుందని పి.డి.ఎస్.యు.జిల్లా సహాయ కార్యదర్శి ఆది, ఉపాధ్యాక్షులు రవికుమార్ అన్నారు. బుధవారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఉడికి ఉడకని అన్నం నీళ్ళ రసం వేస్తున్నారని, దీనిని పర్యవేక్షించాల్సి ప్రధానోపాధ్యాయులు పట్టించుకోవడంలేదనిన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ది దశలో నడపడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పాఠశాలలో నానాటికి సమస్యలు పెరిగిపోతున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా నాడు-నేడు పనులు నాసిరకంగా జరుగుతున్న ఎవరు పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైన సంభందిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆంధోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనిల్, వెంకటేష్, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ చలానాలు కట్టి పోలీసులకు సహకరించండి -సిఐ యుగంధర్

**వెల్దుర్తి, అక్టోబర్19,ప్రభాతవార్త :** పెండింగ్ చలానాలు కట్టి పోలీసులకు సహాకరించాలని వాహనదారులకు వెల్దుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యుగంధర్ సూచించారు.సానిక పాతబస్టాండ్‌లోని తెలుగుతల్లి సర్కిల్ వద్ద బుధవారం సిఐ,పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు.పెండింగ్ చలానాలు ఉన్న వారితో జరిమాన కట్టించారు.కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణం చేసే సమయంలో ఇబ్బందులు రాకుండా పెండింగ్ చలానాలు ఉంటే ఆన్‌లైన్ ద్వార అయిన కట్టి వెళ్ల వచ్చున్నారు.కాదని అలాగే ప్రయాణిస్తే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు.

## 1వ తేదీ నుండి పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ ప్లెక్సీలు నిషేదం

**నందికొట్కూరు, అక్టోబర్ 19,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వారు ఎన్విరాన్మెంట్ ఫారెస్టు సైన్ మరియు టెక్నాలజీ డిపార్మెంటు వారి జీ.ఓ.యం.యస్. 65, గెజిట్ 1320 ప్రకారం ప్లాస్టిక్ బ్యానర్స్ తయారు చేయడం కాని, వినియోగించడంపై పూర్తిస్థాయిలో నిషేదించడమైందని మున్సిపల్ కమీషనర్ పి.కిషోర్ ఓ ప్రకటనలో తెలిపారు. కావున పురపాలక సంఘం పరిధిలో ప్లెక్సీలు తయారి దారులు బట్టల ప్లెక్సీలు తయారు చేసుకోవచ్చునని చట్టాన్ని అతిక్రమిస్తే 1986 చట్టం ప్రకారం భారీ జరిమాన విధించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 31లోగా తయారి దారులు, వినియోగదారులు స్వతహాగా అన్ని తీసివేయాలని ఆయన సూచించారు.

## క్రీడాకారులతో కలకలలాడిన క్రీడామైదానం

**పగిడ్యాల, అక్టోబరు 19, ప్రభాతవార్త :** పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో క్రీడాకారులతో కలకలలాడింది. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో మండలంలోని నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల, ముచ్చుమర్రి జెడ్పీపాఠశాల, ప్రాతకోట జెడ్పీపాఠశాల, కెజిబివి బాలికల పాఠశాల, మోడల్‌స్కూల్, లక్ష్మాపురం గురుకులం బాలికల పాఠశాలల నుంచి మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించి క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం మంగళవారం మండల స్థాయి అధికారులు ప్రారంభించారు. అత్యధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనడంలో క్రీడామైదానం క్రీడకులు, విద్యార్థులతో కిక్కిరిసిపోయింది. క్రీడాకారులకు పుట్టినిల్లైన పగిడ్యాల. చాలాకాలంగా పగిడ్యాల జెడ్పీపాఠశాలలో క్రీడాపోటీలు ప్రారంభము కావడంతో క్రీడామైదానంలో హెచ్ఎం మధుసూధనరావు, క్రీడాశ్రీ పీతాంబరరెడ్డి అన్నిఏర్పాట్లు చేశారు. దీంతో అండర్ -14, అండర్ -17 విభాగాల్లోని బాల, బాలికలకు కబడీ, ఖో-ఖో, త్రోబాల్, వాలీబాల్, బాల్‌బాడ్మింటన్, యోగా, టెన్నికాయిట్, అథ్లెటిక్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తుండటంతో క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు ఎక్కువ అశక్తిచూపడంతో క్రీడాకారులు అధికసంఖ్యలో హాజరుకావడం విశేషం. మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం అట్టహాసంగా మండల స్థాయి అధికారులు ప్రారంభించడం జరిగింది.

## నాడు-నేడు ద్వార ప్రభుత్వ కళాశాలల రూపురేఖలు మార్చిన సిఎం జగన్

– ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి

**హొళగుంద, అక్టోబరు 19,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు ద్వార ప్రభుత్వ పాఠశాల,కళాశాలల రూపురేఖలు మార్చారని ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం హొళగుంద గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు-నేడు పథకం ద్వార మంజూరైన రూ.74లక్షల నిధులతో కళాశాలలో నిర్మాణం చేపట్టనున్న అదనపు గదులు, మరుగుదొడ్లు,కాంపౌండ్ వాల్‌కు కళాశాల ప్రిన్సిపల్ డేవిడ్,కళాశాల డెవలప్‌మెంట్ చైర్మన్ రాజాపంపన్నగౌడ్,మండల కన్వీనర్ షఫీవుల్లా,సర్పంచ్ చలవాది రంగమ్మలతో కలిసి ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ సిఎం జగన్ మూడేళ్ల సుపరిపాలనలో రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతినిరుపేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఉద్దేశ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు పథకం ద్వార రూపురేఖలు మార్చి మహర్ధశ కల్పించారన్నారు. విద్యతో ఏదైనా సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పూలమాలతో నారాయణస్వామికి ఘనస్వాగతం పలికారు. ఎంపిడిఓ దాసునాయక్,సింగిల్‌విండో చైర్మన్ వందవాగిలి మల్లికార్జున,ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసా,వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప,వైస్ ఎంపిపి భర్త సింధువళం హనుమప్ప,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,వైకాపా సీనియర్ నాయకులు కోగిలతోట శేషప్ప,తోక వెంకటేష్,రామకృష్ణ, సోమిరెడ్డి,కోఆప్షన్‌మెంబర్ సాయిఖేష్,ఎల్లార్తి దర్గప్ప,ఎస్‌కె గిరి,ఎంపిటిసి మల్లయ్య,షేక్షావలి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## 41సిఆర్‌పిసిని అమెండ్‌మెంట్ చేయాలని విన్నవించిన న్యాయవాదులు



**ఆదోని, అక్టోబరు 19,ప్రభాతవార్త :** 41సిఆర్‌పిసిని అమెండ్‌మెంట్ చేయాలని న్యాయవాదులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్, కెవిపి రామచంద్రరావు, జాతీయ నాయకులు జయరాం రమేష్,మాజీ మంత్రి జెడి శీలంలకు వినతిపత్రం అందచేశారు. ఏఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర బుధవారం ఆదోని పట్టణానికి చేరుకుంది. ఈ సందర్బంగా సీనియర్ న్యాయవాదులు వీరన్ననాయుడు,జె వెంకటేశ్వర్లు,మధుసుదన్,అంజనప్ప,ఆర్‌వి నరసింహులు, అబ్దుల్ రహీం అన్సారీ,జూనియర్ న్యాయవాదులు రాముడు,నరేష్‌తో పాటు దాదాపు 30మంది సీనియర్,జూనియర్ న్యాయవాదులు కాంగ్రెస్ ముఖ్య నాయకులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వీరన్ననాయుడు మాట్లాడుతూ 41సిఆర్‌పిసిని ఆమెండ్‌మెంట్ చేయాలన్నారు. అలాగే వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చాలన్నారు. పక్కరాష్ట్రం కర్ణాటకలో వాల్మీకి బోయలు ఎస్‌టిలుగా కొనసాగుతున్నారని అలాగే దేశం మొత్తం మీద కొన్ని రాష్ట్రాల్లో ఎస్‌టిలుగా,కొన్ని రాష్ట్రాల్లో ఎస్‌సిలుగా గుర్తించారన్నారు. ఎస్‌టి సాధన కోసం రాష్ట్రంలో ఎన్నో ఉద్యమాలు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం శాసనసభలో తీర్మాణం చేసి పార్లమెంట్‌లో బిల్లుకు పంపడం జరిగిందన్నారు. బిల్లు పాస్ కావడానికి పార్లమెంట్‌లో సహకారం అందించి వాల్మీకులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ న్యాయవాదులు రెహమాన్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్‌బ్యాంక్ ఆద్వర్యంలో గృహ రుణమేళా



ఖాతాదారులతో మాట్లాడుతున్న చీఫ్ మేనేజర్

**ఆదోని,అక్టోబరు 19,ప్రభాతవార్త :** భారతీయ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ ఏజీఎం కెఎస్ఆర్ మూర్తి అధ్యక్ష తన మంగళవారం గృహ రుణమేళ ఏర్పాటు ఖాతాదారులతో మాట్లాడుతున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. 19,20,21తేదీల్లో మూడురోజుల పాటు బ్యాంకు ఆవరణంలో మేళా నిర్వహిస్తున్నట్లు చీఫ్ మేనేజర్ అబ్దుల్ రవూఫ్ తెలిపారు. ప్రాసెసింగ్ ఫీజు,ప్రీపేమెంట్ పెనాల్టీ లేకుండ రుణాలు అందించడం జరుగుతుందన్నారు. 30సం॥ల వరకు రుణ చెల్లింపు సదుపాయంతో మహిళ రుణగ్రహీతలకు 0.05శాతం వడ్డీ రాయితీ ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్నివివరాలకు సి మహబూబ్ భాషా,డిబిఎం9980 966363ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాజేష్ పటేల్,ఫీల్డ్ ఆఫీసర్ మల్లేష్,సీనియర్ అసోసియేట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేయండి

:- జిల్లా గ్రంధాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్



మాట్లాడుతున్న గ్రంధాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్

**ఆలూరు,అక్టోబరు 19,ప్రభాతవార్త :** గ్రంధాలయాల అభివృద్ధికి ప్రజలందరు కృషి చేయాలని జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్దూర్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. బుధవారం ఆలూరు గ్రంధాలయంలో గ్రంధాలయ అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఆలూరు గ్రంధాలయ అధికారి విజయభాస్కర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్,సెక్రటరీ ప్రకాష్‌లు పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో సెస్సు పన్నులు సకాలంలో కడితే మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రంధాలయాలు దేవాలయాలతో సమానమన్నారు. గ్రంధాలయాలు జ్ఞానాన్ని పెంపొందించేందుకు ఎంతో అవసరమన్నారు. అందుకు యువత,విద్యార్థులు, ప్రజలు గ్రంధాలయ సభ్యత్వాన్ని తీసుకోవాలని కోరారు. ఆలూరులోని పలువురు సుభాష్ చంద్రబోస్,ప్రకాష్‌ల చేతుల మీదుగా సభ్యత్వం తీసుకున్నారు. గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న చైర్మన్,సెక్రటరీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారులు రవీంద్ర,అబ్దుల్ రసూల్,నారాయణస్వామి, జిల్లా విఆర్‌పిఎస్ అధ్యక్షులు రామాంజినేయులు, హాలహర్వి సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు,మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్‌నాయుడు, సీనియర్ రిపోర్టర్ వెంకన్న,డైరెక్టర్ వెంకటేశ్వర్లు,క్రిష్ణ తదితరులు పాల్గొనా న్నరు.

# వాల్మీకులను(బోయ) ఎస్టీ జాబితాలో చేర్చాలి



తహసిల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న వాల్మీకులు

**కొత్తపల్లి(నందికొట్కూరు)అక్టోబర్ 19,ప్రభాతవార్త:** రాజకీయంగా ఆర్థిక, సామాజికంగా అన్ని రంగాలలో అత్యంత వెనుకబడిన వాల్మీకులను బీసి జాబితా నుండి తొలగించి ఎస్టీల జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వాల్మీకి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్తానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిప్యూటి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి యం.రామక్రిష్ణ, అశోక్‌కుమార్, రామసుబ్బయ్య మాట్లాడుతు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎస్టీ సాధన కోసం విజయవాడలో పెనుగొండ ఈశ్వరయ్య రెండు నెలలుగా దీక్షలు చేస్తున్నారని, ఎన్నిక సమయంలోనే అన్ని పార్టీలు ఓట్ల కోసం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని ఓట్లు దండుకొని అధికారం చేపట్టగానే హామీలనుప విస్మరించడం పరిపాటిగా మారిందని వారు విమర్శించారు. అన్ని రాష్ట్రాల్లో వాల్మీకులు ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నారని ఏపిలో మాత్రమే బీసిలుగా ఉన్నారని వారు తెలిపారు. వాల్మీకులు ఎదగకుండా పాలకులు అణిచి వేస్తున్నారని ఇది తగదన్నారు. వాల్మీకి కార్పోరేషన్‌కు నిధులు విడుదల చేయడంలేదని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు నాగలింగస్వామి, భీమలింగం, వెంకటలింగం, శివకృష్ణ, సాంబశివుడు, ఆంజినేయులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

# నింధితులను కఠినంగా శిక్షించాలి

:- మాజీ జడ్‌పి చైర్మన్ బత్తిన వెంకటరాముడు

**తుగ్గలి,అక్టోబరు 19,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో బుధవారం కున్నూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు కురువ సిద్దన్నను హత్య చేసిన నింధితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మాజీ జడ్‌పి చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోడుమూరు,ఆలూరు,పత్తికొండ నియోజకవర్గాల్లో మంచి పట్టు ఉన్న టిడిపి నాయకుడు కురువ సిద్దన్నను హత్య చేయడంలో అధికార వైసిపి పార్టీ వారి పనేనని ఆయన అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రోజురోజుకు హత్యారాజకీయాలు పెరిగిపోతున్నాయని ఆవేదన చెందారు. హత్య రాజకీయాలు మానుకుని రాజకీయంగా పోరాడాలి తప్ప ఇలాంటి పనులు చేయడం పిరికి పంద చర్యని ఆయన అన్నారు. హత్యలో పాల్గొన్న నింది తులను తక్షణమే గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. హత్యకు గురైన సిద్దన్న కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని ఆయన అన్నారు.

# టీడీపీ నాయకుడు సిద్దన్న హత్యతో బిక్కుబిక్కు మంటున్న కున్నూరు

– మూడురోజుల క్రితమే లింగమయ్య దేవాలయ కమీటి ఛైర్మన్‌గా ఎన్నిక

**గోనెగండ్ల అక్టోబరు 19 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలంలోని కున్నూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడుయ కురువ సిద్దన్న ను బుధవారం ఉదయం కోడుమూరు పట్టణం నందు ప్రత్యర్థులు దారుణంగా వేట కొడవెళ్లతో హత్య చేయడంతో కున్నూరు గ్రామం బిక్కుబిక్కు మంటుంది,వీదులు నిర్మానుషంగా మారి పోయాయి.హత్య జరిగిన విషయం తెలుసుకున్న పోలీసులు సిద్దన్న స్వంత గ్రామమైన కున్నూరులో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేశారు. 20మంది పోలీసులు ఎమ్మిగనూరు సీఐ మంజునాథ్,గోనెగండ్ల ఎస్ఐ మోహన్‌కిశోర్‌రెడ్డి ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేశారు.గ్రామంలోని వీదుల్లో పోలీసులు కవాతు నిర్వహించారు.గ్రామస్థులకు ధైర్యాన్ని నింపారు.మృతుడు టీడీపీ నాయకుడిగా గ్రామంలో పార్టీ అభివృద్దికి పాటు పడేవాడు అలాగే గత కొన్నెళ్లుగా కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఆనుచరుడు మంచి గుర్తింపు ఉంది. గత మూడు రోజుల క్రితం గ్రామంలోని లింగమయ్య దేవాలయంకు ఛైర్మన్‌గా ఎన్నిక కావటంతో ప్రత్యర్థి వర్గం సిద్దన్న ఎదుగుదలను జీర్ణించుకోలేక ఈ లాంటి ఘతానికి పాల్పడి ఉంటారని గ్రామస్థులు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మోహన్‌కిశోర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**నిధితులను కఠినంగా శిక్షించాలి:-టీడీపీ కురువ సంఘం నాయకులు** కున్నూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కురువ సిద్దన్నను హత్య చేసిన నింధితులను పోలీసులు కఠినంగా శిక్షించాలని గోనెగండ్ల మండల టీడీపీ ఉపాధ్యక్షుడు కులుమాల ఉల్లిగడ్డల రాముదు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అధికార పార్టీ ఆరాఛకాలు మీతిమీరి పోతున్నాయని ఆయన అన్నారు.టీడీపీ నాయకులకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోతుందన్నారు. పోలీసులు నింధితులను పట్టుకొని శిక్షించాలని కోరారు.



కున్నూరు గ్రామంలో బందోబస్తు నిర్వహిస్తున్న సీఐ,ఎస్ఐ,పోలీసులు

# వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన, ప్రభుత్వానికి నివేదిక : ఎడిఎ

**కోవెలకుంట్ల అక్టోబరు 19,ప్రభాతవార్త :** నిత్యము వరుసగా 15 రోజుల పాటు కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను డివిజన్ పరిదిలో పరిశీలించి ప్రభుత్వానికినివేదిక పంపామని ఎడిఎ నిరంజన్ చెప్పారు. బుదవారము అయనప ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇటీవల వరుస తుఫాన్‌ల వల్ల కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్ పరిదిలోని 5 మండలాల్లో పంటలకు నష్టము వాటిలిందని చెప్పారు. దీనితో ప్రభుత్వం అదేశాల మేరకు డివిజన్‌లో పంటలు దెబ్బతిన్న గ్రామాల్లో పర్యటించి పంటలను పరిశీలన చేశామని చెప్పారు. అందులో బాగంగా 2278 హెక్టార్లలో పంటలకు నష్టము వాటిలిందని నివేదిక పంపామని చెప్పారు. ఇందులో మండలాల వారీగా కోవెలకుంట్ల మండలంలోని ప్రదానంగా మిరప, వరి, మొక్క జొన న పంటలు 690హెక్టాలర్లకు నష్టము వాటిలిందని చెప్పారు.అలాగే సంజామల మండలంలోని 600హెక్టార్లలో మిరప, వరి,పత్తి, పంటలకు నష్టము జరిగిందని చెప్పారు. అలాగే అవుకు మండలంలో168హెక్టార్లలో వరి పత్తి ,కంది పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. ఉయ్యాలవాడ మండలంలోని 750హెక్టార్లఓ మిరప, వరి పత్తి, సోయాబీన్ పంటలు దెబ్బతిన్నాయన్నారు. దొర్నిపాడు మండలంలో70 హెక్టార్లలో కంది పంటలు దెబ్బతిన్నాయని చెప్పారు. మొత్ ం మీద ఒక్క కొలిమిగుండ్ల మండలం మినహా 5మండలాల్లో మొత్తం 2278హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని ప్రభుత్వానికి నివేదిక పంపామనిచెప్పారు.



దెబ్బతిన్న మొక్క జొన్న గింజలు,పంటను పరిశీలిస్తున్న ఎడిఎ నిరంజన్

# కుచించుకుపోయిన సిసి రోడ్డు భయం గుప్పిట్లో బాలికలు



**జూపాడుబంగ్లా , అక్టోబర్ 19 ప్రభాతవార్త :** ఆ పాఠశాలలకు వెళ్లే రహదారి బాలికలకు డేంజర్ బెల్ మోగిస్తుంది. ఆ సిసి రోడ్డుకు కూతవేటు దూరంలోనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. రోడ్డుపై నిత్యం అధికారుల వాహనాలు తిరుగుతుంటాయి. అయితే ఆ రోడ్డుకు ఇరువైపుల కంప చెట్లు, పిచ్చిమొక్కలు పెరగడంతో కుచించుకుని పోయింది. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని గురుకుల,ప్రభుత్వ ఉన్నత, ఆదర్శ పాఠశాలలు, కస్తూరిభా, ఎస్సీ బాలికల వసతిగృహాలు ఉన్నాయి. పాఠశాలలకు విద్యార్థులు వెళ్లే సిసి రోడ్డుకు ఇరువైపుల కంప చెట్లు.పిచ్చి మొక్కలతో రోడ్డు కుంచికునిపోయింది. కంప చెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు ముసుకుని పోవడంతో పోకిరీలు బాలలికలను ఈవ్‌టీజింగ్ చేసేందుకు అడ్డగా మారింది. దీంతో బాలికలు సిసి రోడ్డుపై పాఠశాలలకు వెళ్ళాలంటేనే భయపడుతున్నారు. ఈవ్ టీజర్లు విద్యార్థునీలను వెంబడించిన సంఘటనలు ఉన్నాయి. రోడ్డు వెంట కంప చెట్లు, పిచ్చి మొక్కలు అధికంగా వుండడంతో బాలికలు ఈవ్ టీజర్ల ఉచ్చులో పడిపోతున్నారు. బాలికలు పాఠశాలలకు పోవాలంటే భయం..భయంగా వెళ్ళాల్సిన పరిస్థితులు ఏర్పాడ్డాయి. సిసి రోడ్డు వెంట వున్న కంప,పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినప్పటికి వారు పట్టించుకోవడం లేదని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు వెంట వున్న కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నేడే విద్యార్థులకు ఉద్యోగ మేళా

ఫోటోః 19 ఎన్‌డిఎల్ 04ః ఉద్యోగ అవకాశ వివరాలు తెలుపుతున్న చైర్మన్

**నంద్యాల విద్య, అక్టోబర్ 19, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా పరిధిలోని విద్యార్థులకు గురువారం ఉదో ్యగమేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ డా.జి.రామకృష్ణా రెడ్డి తెలిపారు. నిరుద్యోగ యువతులకు 9 హెచ్ఆర్ సొల్యూషన్స్ ద్వారా మాండిలేజ్ ఇంటర్నేషనల్ కంపెనీ అధ్వర్యంలో యువతులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ సమయంలో 6 నెలల ట్రైనింగ్ సమయం పూర్తి అయిన తరువాత సంవత ్సరానికి రూ.2 లక్షల ప్యాకేజితో ఉదో ్యగ అవకాశాలు కంపెనీ కల్పిస్తుందన్నారు. శాశ్వత ఉద్యోగిగా ఈ అవకాశం లభిస్తుందన్నారు. 10వ తరగతి, ఇంటరు, ఐటిఐలో 50 శాతం మార్కులతో ఒకేసారి పాస్ అయిన యువతులు ఈ ఉద్యోగాలకు అర్హులు, కంపార్టుమెంటల్, డిప్లొమో, బిటెక్, ఎంబిఎ, పిజి విద్యార్థులకు ఈ ఉద్యోగాలకు అనర్హులని పేర్కొన్నారు. ఉదో ్యగమేళాకు వచ్చే విద్యార్థులు బయోడెటా, ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, డిగ్రీ, సర్టిఫికెట్లతో పాటు ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. నిరుద్యోగ యువతులు 18 సంవత ్సరాల నుంచి 20 సంవత ్సరాల వయస్సు ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంటు అఫీసరు డా.యువిఎస్ కుమార్, కె సంపత్‌కుమార్‌తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి - నంద్యాల జాతీయ రహదారి సర్వేపనులు అపాలి



ధర్నా నిర్వహిస్తున్న రైతులు

**బండిఆత్మకూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్తః** కల్వకుర్తి – నంద్యాల జాతీయ రహదారి నిర్మాణంలో బండిఆత్మకూరులోని సర్వే నం.462, నుంచి 470 వరకు నోటిపై చేయని సర్వేనంబర్లలో సర్వే అపాలని మంగళవారం బండిఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ప్రజాసంఘాలు ధర్నా నిర్వహించారు. ఈసందర ్బంగా ప్రజాసంఘ నాయకులు మాట్లాడుతూ నోటిపై చేయని సర్వేనంబర్లలో జాతీయ రహదారి నిర్మాణం సర్వే అపాలని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని గ్రామాలలో రైతులతో గ్రామ సభ నిర్వహించి అవగాహన కల్పించి అమోదించిన అనంతరం సర్వేపనులు కొనసాగించాలని తెలిపారు. తహశీల్దార్ ఉమారాణికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర ్బంగా తహశీల్దార్ మాట్లాడుతూ మీ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామి ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దేవిడ్, రత్నమయ్య, రామచంద్రుడు, జాకీర్ వుశేన్,రైతులు గుర్రప్ప, అచ్యుత్‌బాష, ఇస్మాయిల్, నాగేశ్వర రావు, రాజు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పకడ్బందిగా నిర్వహించండి



సమావేశంలో పాల్గొన్న డిఆర్వో అధికారులు

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 19, ప్రభాతవార్తః** రాబోయే పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పకడ ్బందిగా అమలుచేయాలని జిల్లా రెవిన్యూ అధికారి మల్లిఖార్జున అధికారులను అదేశించారు. బుధవారం కలెక్టరేటు కార్యాలయంలో అధికారులతో ప్రతే ్యక సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఓటర్ల నమోదుకార్యక్రమాన్ని అధికారులు నిబంధనల మేరకు నిర్వహించాలి. ప్రభుత్వ ఉత ్తర్వులు జిఓ ఎంఎస్‌నం.537 మేరకు విద్యాసంస్థలను గుర్తించాలి. ఎన్నికల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఈనెల 1 నుంచిప్రారంభించినట్లు తెలిపారు. ఈనెల 25న జిల్లా పత్రికల ద్వారా నోటిఫికేషన్ ఇవ్వాలని సూచించారు. నవంబర్ 7వ తేది లోపల ఫారం-18, ఫారం-19 లను సమరి ్పంచే అఖరుతేదిగా నిర్ణయించారు. 23న ఓటర్ల లిస్టు బయటకు వస్తు ందన్నారు. తిరిగి నవంబరు 23 నుంచి డిసెంబరు 9వ తేది వరకు ఏమైనా అభ్యంతరాలు, క్లైయిమ్స్ ఉంటే చేసుకోవచ్చన్నారు. డిసెంబరు 30 లోపల ఓటర్ల ఫైనల్ పబ్లికేషన్ ప్రింటు అవుతుందన్నారు. అందరు గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ఓటరు లిస్టు తయారుచేయబడుతుందని వారు పేర్కొన్నారు. సమావేశంలో నంద్యాల, ఆత్మకూరు, డోన ఆర్డీఓలు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# కొత్త అధ్యక్షుడితో కాంగ్రెస్‌కు పూర్వపు కల

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 19, ప్రభాతవార్తః** కాంగ్రెస్ పార్టీ దేశంలో పూర్వపు అధిపత్యాన్ని సాధిస్తుందని అందుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలే నిదర్శమని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఉకొట్టు శ్రీనివాసులు తెలిపారు. బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కొత్త అధ్యక్షుడిగా దక్షిణాదికి చెందిన మల్లిఖార్జున ఖర్గే 7897 ఓట్లతో ఘన విజయం సాధించారన్నారు. 24 సంవత ్సరాల తరువాత కాంగ్రెస్‌కు కొత్త చీఫ్ వచ్చారని దేశంలో కాంగ్రెస్ పార్టీ గత పూర్వవైభవాన్ని సంతరించుకుంటుందని అశాభావాన్ని వ్యక్తం చేశారు. సుమారు రెండు దశాబ్దాల తరువాత కాంగ్రెస్ పార్టీకి కొత్త అధ్యక్షుడు గాంధీయేతర కుటుంబం నుంచి ఎన్నికకావడం విశేషమన్నారు. 80 సంవత ్సరాల వయసు ఉన్న మల్లిఖార్జున ఖర్గే ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. మాజీప్రధాని పివి నరసింహారావు తరువాత దక్షిణాధి నుంచి ఎన్నికైన ఖర్గే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషిచేస్తామని ఆయన అశాభావం వ్యక్తం చేశారు.

# 'క్రీడలతో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

- జడ్పీచైర్మెన్ ఎర్రబోతుల



**కొలిమిగుండ్ల, అక్టోబరు 19, ప్రభాతవార్త :** విద్యార్థులు క్రీడలతో సైతం ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఉమ్మడి కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. బుధవారం కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణంలో మండల స్థాయి క్రీడా పోటీలను జడ్పీచైర్మెన్ ఎర్రబోతుల, ఎంఇఒ జిలానీ భాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు, క్రీడల్లోనూ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. మండల స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరచి, జిల్లా స్థాయికి, అక్కడి నుండి రాష్ట్ర స్థాయికి కొలిమిగుండ్ల మండల విద్యార్థులు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్, వైవిఎస్ నారాయణరెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ గువ్వల వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రోమా ఇన్ఫినిటీ రిటైల్ లిమిటెడ్ ఎండి సీఈఓ అవిజిత్ మిశ్రా

**కర్నూలు క్రైమ్, అక్టోబర్,19,ప్రభాతవార్త ః** -మీ దీపావళి ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రచారం పేరుతో ప్రకాశవంతం చేయడం కోసమేక్రోమా ముందుకొచ్చిందని ఆ సంస్థ క్రోమా ఇన్ఫినిటి రిటైల్ లిమిటెడ్ ఎండి సీఈఓ అవిజిత్ మిశ్రా తెలిపారు.ఆయన మాట్లాడుతూ టీవిలు వాషింగ్ మెషిన్లు ల్యాప్‌టాప్‌లు స్మార్ట్ ఫోన్లు మరెన్నో అంశాలపై అత్యుత్తమ డీల్స్ పేరుతో గతంలో ఎన్నడూ చూడని రీతిలో ఆకర్షణీయమైన ఆఫర్లు అక్టోబర్ 30వరకూ క్యాష్‌బ్యాక్ 24 నెలల వరకూ అతి సులభమైన ఈఎంఐ ఆఫర్లుతో పాటు పలు బ్యాంక్ కార్డులపై 10శాతం ఇన్‌స్టెంట్ డిస్కౌంట్ లభిస్తుందన్నారు.విస్తృత శ్రేణి ఎంపికలతో కూడిన ఎలక్ట్రానిక్స్ అందుబాటులో ఉండే క్రోమా అత్యుత్తమ దీపావళి బహుమతులను కొనుగోలు చేసేందుకు సరైనా కేంద్రంగా నిలుస్తుందని తెలపటానికి తమకెంతో గర్వంగా ఉందన్నారు.త్రీస్టార్ ఫ్రాస్ట్ ఫ్రీ ఇన్వర్టర్ కన్వర్టబల్ రిఫ్రిజిరేటర్లు రూ.23,990 లతో ప్రారంభం కాగా వోల్టాస్ శాంసంగ్ కన్వర్టబల్ ఏసిలు 2999ల వాలవారి వాయిదాల్లో స్టోర్స్ ఆన్‌లైన్ వ్యాప్తంగా లభ్యమవుతాయని తెలిపారు.6కేజీల ఫుల్లీ ఆటో మేటిక్ ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్లు రూ.20990 ధరలో లభ్యం కాగా అదే సమయంతో శాంసంగ్ 8కేజీల ఫుల్లీ ఆటో మేటిక్ వాషింగ్ మెషిన్లు నెలకు 3333ల ప్రారంభ ధరతో లభిస్తాయని వెల్లడించారు.ఈఆఫర్లు అన్ని క్రోమా స్టోర్స్ వెబ్‌సైట్ (డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.క్రోమా.కామ్)ను సందర్శించాలని అవిజిత్ మిశ్రా తెలియజేశారు.

# విద్యార్థి మృతిపై డిఇఓ విచారణ

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 19, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణంలో గురురాజ పబ్లిక్ స్కూలు నందు విద్యార్థి మృతిచెందిన సంఘటనపై నంద్యాల జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ విచారణ చేపట్టారు. మెట్లపై కిందికి దిగుతూ విద్యార్థుల తోపులాటలో రెండు మెట్లు జారిపడ్డారని తిరిగి లేచి వాహనంలో ఇంటికి వెళ్లారని ఆమె తెలిపారు. విద్యార్థికి సంబంధించిన ఐడికార్డును పరిశీలించారు. విద్యార్థి అధికబరువుతో ఉన్నాడని తెలిపారు. విచారణలో ఉమాపతినగరుకు తీసుకెళ్లారని అక్కడ పసురు తాపించారనే అరోపణలు వినిపిస్తున్నాయని ఆమె తెలిపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తరువాత అసలు విషయాలు బయటకు వస్తాయని దానికోసం ఎదురుచుస్తున్నామని ఆమె తెలిపారు. తప్పు ఏవరుచేసినా ఉపేక్షించేది లేదని నిబంధనల మేరకు చర్యలుంటాయని ఆమె పేర్కొన్నారు.

# మండలస్థాయి క్రీడా పోటీల ఎంపిక



**సిబెళగల్, అక్టోబర్19, ప్రభాతవార్త:** సిబెళగల్ మండల కేంద్రంలో జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణంలో బుధవారం మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో పాల్గొనడానికి మండలంలోని 9స్కూళ్ల విద్యార్థినివిద్యార్థులు 150 మంది హాజరయ్యారని స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఇన్‌చార్జ్ వెంకటేష్ తెలిపారు.ఈ పోటీలలో కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,బాల్ బ్యాడ్మింటన్,షటిల్,త్రోబాల్ ,టెన్నికాయిడ్,అథ్లెటిక్స్ మరియు రన్నింగ్ 200మీటర్లు,400మీటర్లు,800 మీటర్లు,1500మీటర్లు,లాంగ్‌జంప్,హైజంప్,షట్‌ఫుట్,ట్రిబుల్‌జంప్,జావలిన్‌త్రో ఈ పోటీలలో ఎంపిక నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పది మంది వ్యాయామ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు





**బనగానపల్లె, అక్టోబర్19, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బుధవారం ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించిన గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్‌కు అందజేశారు.క్లీన్ ఇండియా క్యాంపెయిన్ 2.0కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ అధికారిణి కౌసల్యాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులు వారి కళాశాల ఆవరణం,పెట్రోల్‌బంకు సెంటర్,బహిరంగ ప్రదేశాలలో వృథాగా పడేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు.వాటిని సంచుల్లో వేసి గ్రామ పంచాయతీ అధికారులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ అధికారిణి కౌసల్యాదేవి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు తగ్గించాలని, ప్రకృతి సిద్దంగా లభించే పదార్థాలతో సంచులు,బుట్టలను మొదలగువాటిని తయారుచేసి ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు.పర్యావర ణహితాన్ని ప్రోత్సహించాలని ఆమె కోరారు. ఎన్ఎస్ఎస్ విద్యా ర్థులు,కళాశాల అధ్యాపకులు జి.వి.నారాయణ,మహేశ్వరరెడ్డి,వహీదా పాల్గొన్నారు.

# విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలి : ఏఓ అక్బర్‌బాష



**వెల్దుర్తి, అక్టోబర్19, ప్రభాతవార్త :** ప్రతి ఒక్క రైతు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష తెలిపారు. మండలంలోని వెల్దుర్తి, చెరుకులపాడు, బొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం శనగపంటపై వైఎస్సార్ పొలంబడి విత్తు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పొలంబడి ప్లాట్లలో నూతన వంగడాల సాగు చేసుకోవాలన్నారు.పొలంబడి నిర్వహిస్తున్న పొలాల్లో సిఫారసు మేరకు రసాయనిక ఎరువులు వాడకం మంచిదన్నారు.కేజీ విత్తనానికి 10 గ్రాములు ట్రైకోడెర్మావిరిడి మందుతో విత్తనశుద్ధి చేసి విత్తడం జరిగిందన్నారు.నాలుగు రకాల నూతన శనగ వంగడాలను జెజి11,ఎన్‌బిఇజి452, ఎన్‌బిఇజి 49,ఎన్‌బిఇజి779 విత్తడం జరిగిందన్నారు.కంచె పంటగా జొన్న, ఎరపం టలుగా ఆముదం,ప్రొద్దుతిరుగుడు వేయడం జరిగిందన్నారు. పొలంబడి శిక్షణ ద్వార రైతులు శాస్త్రీయ పద్దతులు తెలుసుకొని తక్కువ పెట్టుబడితో అధిక నాణ్యమైన దిగుబడిని పొందవచ్చన్నారు.గ్రామంలోని రైతులకు శిక్షణ తరగ తులు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ అక్బర్‌బాష,ఏఇఒలు విలసి త,రాధ,విహెచ్ఏ రమీజ్,వీఏఏలు ప్రమీలారెడ్డి,సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్19, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం నాడు ఉదయం సాక్షిగణప తిస్వామి వారికి సంకటహరతి చవి తిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజా దికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సా క్షి గణపతిస్వామివారికి పంచామృతాలతోనూ,ఫ లుఫ లోదాకాలతోనూ, హరిద్రో దకం,శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేష పుష్పర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయా లలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

# ఈక్రాస్‌బుకింగ్‌ను తనిఖీచేసిన అధికారులు



**పగిద్యాల, అక్టోబరు 19, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖల సంయుక్త అధ్వర్యంలో బుధవారం లక్ష్మాపురం, పగిద్యాల గ్రామాలయందు ఖరీఫ్‌సీజన్‌లో వ్యవసాయ సహాయకులు చేసినటువంటి ఈ క్రాస్ బుకింగ్ ను మండల వ్యవసాయఅధికారి విజయజ్యోతి కుమార్, డిప్యూటీ తహశీల్దార్ సుభద్రమ్మ, రెవెన్యూఇన్‌స్పెక్టర్ శ్యామలాదేవి, తనిఖీ చేశారు. రైతులు సాగుచేసిన పంటల పర్యవేక్షణలో భాగంగా లక్ష్మాపురం పొలిమేరలోని సర్వేనంబరు 11, పగిద్యాల పొలిమేరలోని సర్వేనంబరు 5, ముచ్చుమర్రి పొలిమేరలోని సర్వేనంబరు 1లో సాగుచేసిన పంటలను ధృవీకరించారు. రైతులు సాగుచేసినటు వంటి మొక్కజొన్న, పత్తి, మినుము, మిరప, తదితర పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ నాగన్న, భగవాన్ దాస్, వ్యవసాయ సహాయకులు వసంత, అబ్దుల్, వెంకటేష్,విఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.


**KURNOOL MUNICIPAL CORPORATION**

**e-Procurement Notice**

Tender Notice No.40-1 to 40-22/General Funds/EE&SE/Knl/22-23, dt. 17-10-2022 & Tender Notice No.4-1/MP LADS/EE&SE/Knl/22-23, dt. 17-10-2022

| Name of the Scheme | General Funds | MP LADS |
|---|---|---|
| No of works | 22 | 01 |
| Bid document download starting date | 25/10/2022 at 5:30 P.M | 25/10/2022 at 5:30 P.M |
| Bid document download end date | 11/11/2022 at 5:30 P.M | 11/11/2022 at 5:30 P.M |
| Last Date & Time for receipt of Bids | 11/11/2022 at 5:30 P.M | 11/11/2022 at 5:30 P.M |
| Commercial Bid Opening Date | 11/11/2022 at 5:30 P.M | 11/11/2022 at 5:30 P.M |

Further details can be seen @ e procurement market place at www.tender.apeprocurement.gov.in A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool. For Contact 9849908497, 8008403996.

Sd/- A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool.

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.I.98 కోట్లు

**మంత్రాలయం, అక్టోబర్ 19,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో అక్టోబర్ నెలకు గాను రూ.3,98,17,614 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు బుధవారం విలేకరులకు తెలిపారు.ఇందులో బంగారు 129 గ్రాములు,వెండి 810 గ్రాములు భక్తులు సమర్పి ంచినట్లు వెల్లడించారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని సెలవిచ్చారు.

## నాడు-నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాల,కళాశాలకు మహర్ధశ



**ఆలూరు,అక్టోబరు 19,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాల,కళాశాలకు మహర్ధశ కల్పించారని ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు-నేడు పథకం కింద మంజూరైన పనులకు కళాశాల ప్రిన్సిపల్ శంకర్‌ప్రసాద్,ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామిలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు పథకం ద్వారా సిఎం జగన్ ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల రూపురేఖలు మార్చాం న్నారు. అదనపు గదులు,ల్యాబ్‌రేటర్లు,టాయిలెట్స్ నిర్మాణం కోసం మంజూరైన రూ.1కోటితో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కురువ శ్రీరాములు,మండల కన్వినర్ వీరేష్,వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాటతప్పని..మడమ తిప్పని నాయకుడు..జగన్‌మోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న జడ్‌పిటిసి విరుపాక్షి

**చిప్పగిరి, అక్టోబరు 19,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మాట తప్పని మడమ తిప్పని నాయకుడని జడ్‌పిటిసి విరుపాక్షి కొనియాడారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్‌టిలో చేర్చడానికి జగనన్న ఒక అడుగు ముందుకేసి రిటైర్డ్ ఐఎఎస్ శ్యాముల్ ఆనంద్‌తో ఏకసభ్య కమీషన్‌ను ఏర్పాటు చేసి మూడు నెలల్లో నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని తీర్మాణించడం జరిగిందని తెలిపారు. ఈ నిర్ణయం పట్ల సిఎం జగన్‌పై జడ్‌పిటిసి విరుపాక్షి హర్షం వ్యక్తం చేశారు. జగనన్న ఏదైనా మాట ఇస్తే మాట మీద నిలబడే వ్యక్తి అని తండ్రికి తగ్గ తనయుడని కొనియాడారు. గత కొంతకాలంగా వాల్మీకులను ఎస్‌టిల్లో చేర్చాలని విజయవాడ ధర్నా చౌక్ దగ్గర నిరాహార దీక్షలు చేస్తున్న వాల్మీకి సేనానికి మంచి ప్రతిఫలం లభించిందన్నారు.

## ప్రభుత్వ డ్రైవర్ల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత



**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** ప్రభుత్వ డ్రైవర్ల అభివృద్ధి ప్రభుత్వం చేయూత నిస్తుందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. బుధవారం తెలుగుగంగ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం భవనమును ప్రారంభించడం జరిగింది. కార్య క్రమంలో ప్రభుత్వ వాహన డ్రైవర్ల రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వై నాగేశ్వర్‌రావు, నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎం అబ్దుల్ ఖాదర్, సీనియర్ కాం మ్రేడ్స్ ఎం మహమ్మద్ వుశేన్,మోహన్‌రావు, సామేలు, కృపాకర్, కార్యవర్గ సభ్యులు పాల్గొని ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

## శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి రూ.52.32లక్షల ఆదాయం



**బనగానపల్లె, అక్టోబర్19,ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయానికి హుండీ లెక్కింపు ద్వారా రూ.52,32,494ల ఆదాయం వచ్చినట్లు ఆలయ నిర్వహణాధికారి వి.ఎల్.ఎన్. రామానుజన్ తెలిపారు.ఆలయ ఆవరణంలో బుధవారం ఉదయం హుండీ లెక్కింపు దేవాదాయశాఖ పర్యవేక్షణ అధికారి హరీష్ చంద్రారెడ్డి మరియు నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి సమక్షంలో నిర్వహించినట్లు ఈవో తెలిపారు.నంద్యాలకు చెందిన యాడికి శ్రీదేవి బృందానికి చెందిన 120 మంది మహిళలు హుండీ లెక్కింపుకు సహకరించినట్లు తెలిపారు.మే 1వ తేది నుండి ఇప్పటి వరకు సుమారు ఆరునెలల కాలానికి ఈ ఆదాయం హుండీ ద్వారా లభించినట్లు ఈవో రామానుజన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందివర్గం పోలీసులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి విజయం తథ్యం

**పత్తికొండ, అక్టోబరు 19,ప్రభాతవార్త :** రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్య ర్థి వెన్నపూస రవి రవీందర్ నాథరెడ్డి విజయం తథ్యమని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ అన్నారు. ముఖ్య అతిథిగా చీఫ్‌విప్ ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి,వైసిపి రాష్ట్ర కార్యదర్శి చెరుకుల పాడు ప్రదీప్‌రెడ్డి,మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,ఎంపిపి నా రా యణదాసులు హాజరయ్యారు. కారం నాగరా జు,ఎం పిటిసి హోసూరు సర్పంచ్ సహకార సొసైటీ సొసైటీ డైరెక్టర్ పల్లె ప్రతాప్‌రెడ్డి,లలిత హోటల్ రామచంద్ర,మా ర్కెట్‌యార్డు చైర్మన్ కురువ పక్కీర్ప,జిలా అధికార ప్రతిని థి శ్రీరంగడు,నాయకులు,సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ,మండల కన్వినర్లు ఎమ్మెల్యే పిప మల్లి పాల్గొన్నారు.

## రాజకీయలకతీతంగా సంక్షేమ ఫలాలు

**- పల్లెల ప్రగతికి కృషిచేస్తా - ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి**


ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఏ

**టి.నారాయణపురం(మంత్రాలయం), అక్టోబర్ 19,ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయాలకతీతంగా ప్రజలకు సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు,ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని టి.నారాయణపురం,కాచాపురం గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర ్భంగా ఎంఎల్ఏ ముందుగా గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరాతీశారు.గత ప్రభుత్వాల హయాంలో ప్రతిపక్ష పార్టీ సొంత గ్రామాల్లో అభివృద్ధి జరగలేదని తెలిపారు.ప్రస్తుతం ప్రతి గ్రామంలో సిసిరోడ్లు,డ్రైనేజీ,తాగునీరు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వెల్లడించారు.గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు.ఎంఎల్ఏకు పార్టీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,విశ్వనాథ్‌రెడ్డి,కృష్ణారెడ్డి,బాపురెడ్డి,ఎంపిడిఓ ప్రభావతి,తహశిల్దార్ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వేదస్వరూప,పిఆర్‌ఏఈ నరసింహులు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి,ఏపిఎం జయశ్రీ,ఏపిఓ తిమ్మారెడ్డి,విద్యుత్‌శాఖ ఏఈ గోవింద్,ఏఈ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని, అభివృద్ధి అంటే వైసీపీ పాలనలో ప్రజలు సుఖశాంతులతో మెలుగుతున్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి నంద్యాల మండలం పోలూరులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్ర ్మాన్ని నిర్వహించారు. నేటి 50వ రోజు పర్యటన సాగింది. గ్రామానికి వెళ్లిన శిల్పాకు ప్రజలు మహిళలు పూలమాలలతో స్వాగతం పలికారు. మహిళల నుంచి పెద్ద ఎత్తున అభివాదం అందుకున్న శిల్పా ప్రభుత్వానికి మీ సహకారం ఎంతో అవసరమని మహిళాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మహి ళలు సంక్షేమపథకాలు సంతృప్తిగా అందుతున్నాయని తెలిపారు. గ్రామంలో నాడు నేడు కింద రూ.23 లక్షల తో పాఠశాల అభివృద్ధి చేశామన్నా రు. టిడిపి హయాం లో ఎన్నికల సమయంలో అభివృద్ధి పనులు చేస్తామని చెప్పి ఎన్నికల తరువాత మరిచిపోయిన సంఘటనలు న్నాయన్నారు. గ్రామంలో గ్రామ సచివాలయం, సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మించి అభివృద్ధికి పెద్ద పీట వేసి సంక్షేమ పథకాలు ఇంటివద్దకే అందిస్తున్న ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. టిడిపి నాయకులు పొత్తుల కోసం తాపత్రయం పడుతున్నారే తప్పా ప్రజలకు చేసింది ఏమిలేదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూడ వైసీపీ ప్రభుత్వం వస్తుందన్నారు. కార్యక్రమంలో నం ద్యాల ఎంపిపి శెట్టి ప్రభాకర్, ఎండిఓ భాస్కర్, సర్పంచ్ ప్రతాప్, వైస్ సర్పంచ్ బాలచంద్రారెడ్డి, వైసీపీనాయకులు మహేశ్వర్‌రెడ్డి, స్వామిరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి,


గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

సుంకిరెడ్డి, ఉస్మాన్, గఫూర్, గౌస్, శేషిరెడ్డి, కరీమ్, ఇక్బాల్, యహియా ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా జగనన్న సంక్షేమ పథకాలు


మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**తుగ్గలి, అక్టోబరు 19,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మారెళ్ల గ్రామంలో సర్పంచ్ సుగుణమ్మ,ఎంపిటిసి రాసులమ్మ,సర్పంచ్ గౌరవ సలహాదారుడు సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి,మంకీ లింగన్న,మంకీ రాముడు,విష్ణువర్ధన్‌రెడ్డి, బాలు చంద్ర,బత్తిన రమేష్,మద్దిలేటి మునెప్పలతో కలిసి గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి మూడేళ్లలో కలిగిన లబ్దిని వివరించారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను కుటుంబ సభ్యులకు అందచేసి వారిసమస్యలను తెలుసుకుని పథకాల అమలుపై ఎమ్మెల్యే ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ గడప గడపకు కార్యక్రమంలో ప్రజలు చూపుతున్న ఆదరణ ఎప్పటికీ మరువనన్నారు. గత పాలనలో ప్రభుత్వ పనుల కోసం మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు సిఎం జగన్ సచివాలయ పాలన అందుబాటులోకి తెచ్చారని చెప్పారు. మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగడానికి సిఎం జగన్ నవరత్నాల ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో సిఎం జగన్‌ని గెలిపించుకుందామని ప్రజలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ జిట్టా నాగేష్,జడ్‌పిటిసి పులికొండ నాయక్,జగన్నాథ్‌రెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి,రామకొండ సుధాకర్‌రెడ్డి,కోఆప్షన్ మెంబర్ చాంద్‌భాషా,రాంపల్లి నాగభూషణంరెడ్డి,మారెళ్ల,జొన్నగిరి గుంతరఘు,మాజీ జడ్‌పిటిసి సభ్యుడు నారాయణ నాయక్,స్పెషల్ ఆఫీసర్ ఆదిశేషయ్య,ఇంచార్జ్ తహశీల్దార్ నిజాముద్దీన్,ఎంపిడిఓ మహబూబ్‌భాషా,ఈఓఆర్‌డి వీరరాజు, ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,పిఆర్‌ఏఈ వెంకటేశ్వర్లు,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ హనుమంతు,ఏపిఓ రామకృష్ణ,ఏటిఎం రాధాకృష్ణ,హౌసింగ్ ఏఈ విజయ్ కుమార్,పంచాయతీ సెక్రటరీ రాముడు,వెలుగు సిసిలు,విఆర్‌ఓలు,వాలంటరీలు ,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

**చెరువు నిండా నీరు వున్నా పట్టణంలో**

## తాగునీటికి కటకట

**- మంచినీటి సమస్య ఎమ్మెల్యే శిల్పాకు పట్టదా?**

**- భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి**


సమ్మర్‌ట్యాంకును పరిశీలిస్తున్న భూమా

**నంద్యాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** వేసవి కాలం రాకముందే ఈకాలంలో కూడ పట్టణంలోని ప్రజలు తాగునీటికి కటకటలాడుతున్నారని నీటి సమస్యను ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పట్టించుకోకపోవడం దారుణమని టిడిపి యువ నాయకుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నంద్యాల జిల్లాకు నాలుగు సార్లు పర్యటించినా మంచినీటి పరిష్కారానికి నిధులు ఎందుకు అడగలేకపోతున్నారో అర్థం కావడం లేదన్నారు. పట్టణ శివారులోని తాగునీటిని అందించే పంపు హౌస్‌ను పరిశీలించారు. మంచినీటి సమస్య అధికం కావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. చెరువులో కావాల్సినంత నీరు ఉన్నప్పటికి రోజు విడిచిరోజు నీరు అందిస్తున్నారని అరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నంద్యాల పట్టణంలోని ప్రజలకు 0.03 టిఎంసిల నీరు వారుకోవచ్చన్నారు. నిబంధనల ప్రకారం నీటిని వాడుకుంటే నంద్యాల ప్రజలకు నీటిని అందించవచ్చనానరు. మూడు సంవత్సరాలుగా మంచినీటి సమస్య ఉన్నా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడుతున్నారని అనాటి ఎమ్మెల్యే దివంగత నేత భూమా నాగిరెడ్డి అధ్వర్యంలో అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి వెలుగోడు రిజర్వాయర్ నుంచి నంద్యాలకు పైపులైన్ సౌకర్యం ద్వారా నీటిని అందించేందుకు అమృతపథకాన్ని తెచ్చి 80 శాతం పనులు అనాడే పూర్తిచేశామన్నారు. మిగిలిన 20 శాతం పనులు వైసీపీ ప్రభుత్వంలో ఒక అడుగుకూడ ముందుకు పడడం లేదని అరోపించారు. ఫిల్టర్ బెడ్స్, వాటర్‌బెడ్స్, సమ్మర్‌ట్యాంకులు భూమా నాగిరెడ్డి అధ్వర్యంలోనే తయారయ్యాయన్నారు. నంద్యాల మున్సిపాలిటి 20 సంవత్సరాలుగా మా అడ్డా అని చెప్పుకునే ఎమ్మెల్యే శిలా ఏమిచేశారని చెప్పుకోచా ్చరు. మెడికల్ కళాశాలకు రూ.450 కోట్ల తెచ్చామని గొప్పలు చెప్ప ుకోవడమే తప్పా 20 శాతం నిధులతో అమృత్‌పథకాన్ని పూర్తిచేయలేకపోవడం దారుణమన్నారు. పట్ట ణంలో అక్కడక్కడా పైపులైన్ లీకేజిలున్నాయని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జైనాబి, రాష్ట్ర టిడిపి కార్య దర్శి ఎవిఆర్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు కొండారెడ్డి, శివశంకర్‌యాదవ్, శీలం భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్తికమాసం ఏర్పాట్లలో నిర్లక్ష్యం తగదు : ఈఓ లవన్న



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్19,ప్రభాతవార్త :** శ్రీగిరి క్షేత్రంలో ఈ నెల 26 నుంచి నవంబర్ 23 వరకు కార్తికమాసోత్సవాలు నిర్వహించబడుతున్న నేపధ్యంలో శ్రీశైలక్షేత్రంలో అయా విభాగాల వారిగా నిర్వహిస్తున్న భక్తులకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న తమ సిబ్బందికి సూచించారు.బుదువారంనాడు పాతళగంగ,శివగంగ జలప్రసాద ప్లాంట్లను మరియు మల్లమ్మ కన్నీరు తదితర ప్రాంతాలను వారు సిబ్బందితో కలసి అయా విభాగాల వారిగి కలియతిరుగుతూ పరిశీలించడం జరిగింది.మాసోత్సావాల్లో పారిశుధ్యం,భక్తులకు సూచక బోర్డులు,పాతళగంగ వద్ద విద్యుత్ దీపాల ఏర్పాట్లు తదితర వంటివాటిపై శ్రద్ద వహించాలని తెలిపారు.అదే విధంగా క్షేత్ర పరిదిలో గల అయా నీటి ట్యాంకుల పరిస్థితిని ఆరా తీసి భక్తులందరికి శుద్ద జలాలను అందించాలని పేర్కన్నారు.అనంతరం హేమారెడ్డి మల్లమ్మ ఆలయం వద్ద ఫ్లోరింగ్ పనులను పరిశీలిస్తూ పనులన్ని నాణ్యతా ప్రమాణాలతో ఉండాలని ఆదేశించారు.వీలైనంత త్వరగానే ఈ పనులన్నింటిని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఈ రామకృష్ణ,డిఈఈ నరసింహరెడ్డి,పిఆర్ఓ టి.శ్రీనివాసరావు,ముఖ్య బద్రతాదికారి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ దేవాలయాన్ని దర్శించుకున్న రాహుల్‌గాంధీ



**ఆదోనిలీగల్, అక్టోబర్19, ప్రభాతవార్త ;** 'భారత్ జోడో పాదయాత్ర'లో భాగంగా బుధవారం ఆదోనిలోని గంగమ్మ దేవాలయాన్ని ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీ దర్శించుకున్నారు. ఆలయంలో పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. యాత్రలో పాల్గొన్న రాహుల్‌గాంధీ అకస్మాత్తుగా దేవాలయంలోకి రావడంతో భద్రత సిబ్బంది అయోమయంలో పడ్డారు. వెంటనే తేరుకున్న సిబ్బంది రాహుల్ వెంట పరుగులు తీశారు. ఆలయ అర్చకులు సత్యనారాయణ మధుసూదన్‌రావు, జయసింహాస్వాములు రాహుల్‌గాంధీకి స్వాగతం పలికి పూజలు చేయించారు. ప్రధాని పీఠం అధిరోహించాలని పూజలు చేసి మంగళహారతి అందజేశారు. గంగా పుత్ర సంఘంనాయకులు ఈరన్న, మేఘనాథ్, క్రిష్ణమూర్తి, వీరేష్, ఆటో వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కురువలను ఎస్‌సిలో చేర్పించండి



**హొళగుంద, అక్టోబరు 19,ప్రభాతవార్త :** కురువలను బిసిలో కాకుండ ఎస్‌సిలో చేర్పించాలని భారత్ జోడోయాత్ర పర్యటన సందర్భంగా ఆదోనికి వచ్చిన అఖిల భారత కాంగ్రెస్ అగ్ర నాయకులు దిగ్విజయ్‌సింగ్, కెవిపి రామచంద్రరావు,జివి హర్షకుమార్,పల్లం రాజు,దాసరి సీతక్కలు మాదాసి-మాదారి కురువ హక్కుల పోరాట సమితి రిజిస్ట్రేషన్ నంబర్ 150 /2022 ఆద్వర్యంలో భారత రాష్ట్రపతి రాజపత్రం 'జిల్లెట్'లో ఉన్న మాదాసి-మాదారి కురువ కులస్తులకు దృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఆదోని డివిజన్ సంఘం నాయకులు దండు అయ్యాళ్లప్ప,నరసప్ప, తిమ్మప్ప,ఎండిహళ్లి సర్పంచ్ జికె సుధాకర్, వీరేష్,బసవరాజు, లింగరాజు,ముచ్చరంగ పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడి మృతి పార్టీకి తీరనిలోటు

**- మాజీ ఎమ్మెల్యే భూమా**


పార్థివదేహానికి నివాళ్లు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా

**నంద్యాల, అక్టోబర్ 19, ప్రభాతవార్త:** పార్టీకి ఎనలేని సేవలు చేస్తు కష్టకాలంలో కూడ పార్టీని అదుకుంటూ ఉన్న వ్యక్తి గోరంట్ల శివరావు మృతిచెందడం పార్టీకి తీరనిలోటని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రైతునగరంలో ఆయన నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం తెలియజేశారు. నంద్యాల పార్లమెంట్ మేనేజర్‌గా వ్యవహరిస్తున్న గోరంట్ల శ్రీనివాసులు తండ్రి శివరావు మృతిచెందడం భాదకరమని పేర్కొన్నా రు. ఆయన కుటుంబానికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని కుమారుడు శ్రీనివాసులకు ధైర్యం చెప్పారు.

## రైతు ఆత్మహత్య

**బేతంచెర్ల, అక్టోబర్19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎం పెండేకల్ గ్రామానికి చెందిన చాకలి వెంకటేశ్వర్లు(35)అనే రైతు బుధవారం ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలిపారు. చేసుకున్న అప్పులు తీర్చేందుకు దారిలేక తరుచు ఇంట్లోవారితో చిన్న చిన్న కలహాలతో వెంకటేశ్వర్లు గ్రామంలోని తన పాత ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.పోలీసులు దీని పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య ఉసేనమ్మ,ఇద్దరు కుమారులు ఉన్నారు.

## లాగి తోసేశారు.....

**- మహిళ అని కూడా తోసివేయడం ఏమిటని ప్రశ్నించిన శాంతకుమారి**


మాజీ ఎంపీ హరీష్‌కుమార్‌కు ఫిర్యాదు చేస్తున్న అరకు పార్లమెంటు ఇన్‌చార్జి శాంతకుమారి

**ఆదోని టౌన్, అక్టోబర్19, ప్రభాతవార్త ;** 'భారత్ జోడో పాదయాత్ర'లో భాగంగా కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని కలిసేందుకు వెళ్తున్న తనను ఏఐసీసీ ఇన్‌చార్జి క్రిష్టాఫర్ లాగి తోసేశారని మాజీ ఎంపీ హరీష్ కుమార్ అరకు పార్లమెంటు ఇన్‌చార్జి శాంతకుమారి ఫిజర్యాదు చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆర్ట్స్ కళాశాలలో మాజీ ఎంపీ హరీష్‌కుమార్ వద్ద ఆమె ఫిర్యాదు చేసింది. వెంటనే డాక్టర్ ఆమె చేతికి చికిత్స చేశారు. మంగళవారం ఆదోని సమీపంలో చాగి గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న రాహుల్ గాంధీని కలిసేందుకు వెళ్తే ఏఐసీసీ ఇన్‌చార్జి క్రిష్టాఫర్ తన చెయ్యిని లాగి తోసేశారు అని వాపోయింది. తాను కూడా కాంగ్రెస్ నాయకురాలని, అది గుర్తించుకోవాలన్నారు. మమిళ అని చూడకుండా ఇలా ఇబ్బంది పెట్టడం భావ్యమేనా అని ప్రశ్నించింది. తన చెయ్యి విరిగిపోవడానికి ఏపీ కాంగ్రెస్ ఇన్‌చార్జి కృష్టాఫర్ కారణమని బాధితులు ఆరోపించారు. ఇంతకు పోలీసుల భద్రత దృష్ట్యా దురుసుగా ప్రవర్తించారా లేక ఇన్‌చార్జి క్రిష్టప్ప కావాలనే ఈ మహిళను ఇబ్బంఇ పెట్టడం అనేది అనుమానంగా ఉందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నర్సింగ్ స్టాఫ్‌తో సమీక్ష

**అడిషనల్ డిఎంఈ సూపరిటెండెంట్....**



**కర్నూలుక్రైమ్, అక్టోబర్,19,ప్రభాతవార్త :-** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్‌లో నర్సింగ్ స్టాఫ్‌తో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు అడిషనల్ డిఎంఈ సూపరిటెండెంట్ డాక్టర్ నరే ంద్రనాథ్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సింగ్ స్టాఫ్‌తో సమీక్షించి అనంతరం వారితో మాట్లాడ పేషెంట్లకు అందుతున్న వైద్యం గురించి ఆరా తీశారు.వార్డులలో ఉన్న బయో మెడికల్ వేస్టేజ్ కూడా ప్రాపర్లిమైంటైన్ చేయాలని నర్సింగ్ స్టాఫ్‌కి ఆదేశించారు.పేషెంట్ యొక్క కేషీట్ మరియు పేషే ంట్ యొక్క రికార్డ్ ప్రాపర్లిమైంటైన్ చేయాలని నర్సింగ్ స్టాఫ్‌కి ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను సహోదయ మనసుతో చూసి వాళ్ళని గ్రైడ్ చేయాలని నర్సింగ్ స్టాఫ్ ని ఆదేశించారు.చిన్న చిన్న కారణాలతో సమయపాలని వృధా చేస్తున్నారని మా దృష్టికి వచ్చింది అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చారించారు.అడ్మిషన్ దగ్గర నుంచి డిశ్చార్ అయ్యేవరకు పూర్తి బాధ్యతగా పేషెంట్స్‌తో గ్రైడ్ చేయాలనా నర్సింగ్ స్టాఫ్‌కి ఆదేశించారు.ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటి సూపరిటెండెంట్ డా.ప్రభాకర్ రెడ్డి సిఎస్‌ఆర్‌ఎమ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరవు సిఎస్‌ఆర్ఎంఓ డా.హేమనలిని నర్సింగ్ సూపరిటెండెంట్ ఆశాసజని నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌జోడో పాదయాత్రలో విద్యార్థులకు ఆహారాన్ని అందించిన మాజీ ఎంపీ కుమారుడు



**ఆదోనిలీగల్, అక్టోబర్19, ప్రభాతవార్త ;** ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన 'భారత్ జోడో పాదయాత్ర' బుధవారం ఆదోనికి చేరుకుంది. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో టెంటు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అమలాపురం మాజీ ఎంపీ హర్షకుమార్ కుమారుడు శ్రీరాజ్ విద్యార్థులకు ఆహారాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. బిర్యానీ ప్యాకెట్లను, వాటర్ బాటిళ్లను అందించారు. ఈ సందర్భంగా శ్రీరాజ్ మాట్లాడుతూ భారత్ జోడో పాదయాత్ర 42వ రోజుకు చేరుకుందని, రాహుల్ పర్యటనకు అశేష జనం నీరాజనాలు పలుకుతున్నారన్నారు. తనవంతుగా విద్యార్థులకు, ప్రజలకు బిర్యానీ, వాటర్ ప్యాకెట్లను అందించడం జరిగిందన్నారు. సామాజికసేవలో తానెల్లప్పుడూ ముందుంటానని చెప్పారు. రాహుల్ గాంధీ పర్యటనను విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందిస్తాం - ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి



**మంత్రాలయం, అక్టోబర్ 19,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందిస్తామని వైసిపి జిల్లా అధ్యక్షులు,ఎంఎల్ఏ వై. బాలనాగిరెడ్డి అన్నారు.బుధవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో నూతన ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణాలకు వైసిపి సీనియర్ నాయకులు వై.సీ తారామిరెడ్డితో కలిసి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.3.60 కోట్లతో రెండు ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.సుమారు 40 సం.ల క్రితం రామచంద్రనగర్‌లో వేసిన పైప్‌లైన్ కారణంగా కొన్నిచోట్ల నీటి సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్లు వెల్లడించారు.త్వరగా ఈ నిర్మాణాలను పూర్తిచేసి గ్రామ ప్రజలకు సకాలంలో తాగునీరు ఇవ్వదాని చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.రాఘుసుధ సమీపంలో స్థలాన్ని దానం చేసిన వీరేష్‌ను రాంపురం రెడ్డి సోదరులు సన్మానించారు.ఈ కార్యక్రమలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,విశ్వనాథ్‌రెడ్డి,ఆర్‌డబ్ల్యుఎస్ డిఈ శ్రీనివాస్‌రెడ్డి,ఏఈ వేదస్వరూప,సర్పంచ్ బీమయ్య,ఉప సర్పంచ్ పరమేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఖాజీగా సయ్యద్ జలాల్ నియామకం

**నందికొట్కూరు, అక్టోబర్ 19,ప్రభాతవార్త:** పట్టణంలోని షాహీ మజీద్ మౌలానా సయ్యద్ జలాల్ ప్రభుత్వ ఖాజీగా నియమితులయ్యారు. బుధవారం శాప్ చైర్మన్ మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి చేతుల మీదుగా దృవీకరణ పత్రం అందుకున్నారు. శాప్ చైర్మన్ సహాకారంతో తనకు ఈ అవకాశం కలిగినట్లుగా ఆయన తెలిపారు. మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ రవూఫ్, కో-ఆప్షన్ మెంబర్ గఫార్, వైకాపా నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి, మన్సూర్, జబ్బార్, ముత్తువలి పాల్గొన్నారు.


బైరెడ్డి సిద్దార్థరెడ్డిచే దృవీకరణ పత్రం అందుకుంటున్న దృశ్యం